నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com





కర్నూలు | నంద్యాల

ఆదివారం | 31 మార్చి 2024 పేజీలు 8




నేడు ప్రజాగళం..

# ఎమ్మిగనూరులో చంద్రన్న పర్యటన

- తేరు బజారులో సభ..కదం తొక్కనున్న తమ్ముళ్లు
- బివి సమక్షంలో కదలిరానున్న తెలుగుదండు

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** చేనేతపురి ఎమ్మిగనూరులో ఎన్నికల ప్రచారాలతో రాజకీయ వేడి ఎక్కుతుంది..ఓ పక్క భానుడు భగ భగలు.. మరోపక్క రాజకీయ నేతల పర్యటనలు.. మరింత వేడి పుట్టిస్తున్నాయి. అశేషంగా తరలివస్తున్న జనంతో ఉక్కపోతలో కూడా ఎన్నికల ప్రచారాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం ముఖ్యమంత్రి జగనన్న ఎమ్మిగనూరు వీవర్స్ కాలనీ మైదానంలో 'మేమంతా సిద్ధం' అంటూ కర్నూలు జిల్లాలోని 7 శాసనసభ అభ్యర్థులతో పాటు కర్నూలు పార్లమెంట్ అభ్యర్థిని పరిచయం చేసి మీ సంక్షేమ ప్రభుత్వానికి మరోమారు అవకాశం అందించాలని..తను మీసేవ కోసం నిలబెట్టిన అభ్యర్థులను ఆశీర్వదించి పంపాలంటూనే మిగతా 2లో

జెండా మోసిన ఏ ఒక్క కార్యకర్తకు

# అన్యాయం జరగదు..



సమావేశంలో సంఘీభావం తెల్పుతున్న టీడీపీ నాయకులు

- టిడిపి అభ్యర్థి కోట్ల ,ధర్మారం సుబ్బారెడ్డిల సంయుక్త భరోసా
- సుబ్బారెడ్డి మా కుటుంబ సభ్యుడు..
- సమిష్టిగా పనిచేసి టిడిపి జెండా ఎగరవేస్తాం..
- టిడిపి అభ్యర్థి కోట్ల సూర్య
- నా వెంట నడిచిన వారికి రుణపడి ఉంటా
- కోట్ల కుటుంబంతోనే రాజకీయ ఓనమాలు నేర్చుకున్నా..
- కోట్లను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం.. ధర్మారం సుబ్బారెడ్డి పిలుపు...
- సుబ్బారెడ్డికి సముచిత స్థానం..
- చంద్రబాబు సందేశం చేరవేసిన బిసి.జనార్ధన్ రెడ్డి..
- గౌతమ్‌కు మంచి భవిష్యత్తు ఉంది.. యువనేతకు బీసీ కితాబు

**డోన్ ,మేజర్‌న్యూస్ :** డోన్ నియోజకవర్గంలో టిడిపి బలోపేతానికి కృషి చేసిన ఏ ఒక్క కార్యకర్తకు కూడా అన్యాయం జరగదని డోన్ టిడిపి అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి,టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ధర్మారం సుబ్బారెడ్డిలు సంయుక్తంగా క్యాడర్‌కు భరోసానిచ్చారు. శనివారం పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ విగ్రహం దగ్గర ధర్మారం సుబ్బారెడ్డి నేతృత్వంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి టిడిపి శ్రేణుల ఆత్మీయ కలయిక కార్యక్రమానికి తెలుగు తమ్ముళ్లు వేలాదిగా తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి డోన్ టిడిపి అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి, నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి, నంద్యాల జిల్లా మిగతా 2లో

- రోడ్‌షోలో అడుగడుగునా జనం
- మధ్య మధ్యలో ప్రజలతో కలిసిన సీఎం జగన్
- వైసీపీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు ఘన స్వాగతం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో జరుగుతున్న శాసన సభ, పార్లమెంటు ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థుల విజయం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన మేము సిద్ధం బస్సు యాత్ర నాల్గవ రోజు తుగ్గలి మండలంలోజరిగింది. శనివారం ఉదయం మండలంలోని రాతన, తుగ్గలి, గిరిగేట్ల, జొన్నగిరి, ఎర్రగుడి, చెరువు తాండలల ముఖ్యమంత్రి జగన్ బస్సులో రోడ్‌షో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాతన గ్రామంలో జరిగిన రోడ్‌షోలో స్థానిక వైసీపీ నాయకులు ఆర్‌వి మోహన్‌రెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, సర్పంచ్ రాచప్ప, కో-ఆప్షన్ సభ్యులు చాంద్‌బాష ఆధ్వర్యంలో క్రేన్ సహాయలో గజమాలను మిగతా 2లో





సీఎం జగన్ రోడ్‌షోకు

# విశేష స్పందన



ప్రజలకు అభివదం చేస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

# నంద్యాలలో పొత్తు ధర్మం ఏదీ..?

- ఫరూక్ ఉచితంగా స్థలాలు ఎక్కడ ఇచ్చారు
- జిమ్మిక్కులు తెదేపాకే సాధ్యం
- బహిరంగ సభలు పెట్టలేని స్థితిలో తెలుగుదేశం
- టీడీపీ హయాంలో మూతపడ్డ ఫ్యాక్టరీలు
- భూ సేకరణలో మా పొలాలు కోల్పోయాం
- విలేకరుల సమావేశంలో నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిశోర్‌రెడ్డి



నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిశోర్‌రెడ్డి

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** రాష్ట్రంలో ఉమ్మడి పొత్తుతో ప్రతిపక్షాలు ఎన్నికలకు వచ్చాయని నంద్యాలలో తెలుగుదేశం పార్టీ పొత్తు ధర్మం ఎందుకు పాటించడం లేదని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి ప్రశ్నించారు. ఫరూక్ నంద్యాలలో ఎక్కడ ఉచితంగా స్థలాలు ఇవ్వలేదన్నారు. వైసీపీ సభలు, సమావేశాలకు ప్రజలు స్వచ్ఛందంగా తరలి వస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీకి సమావేశాలకు ప్రజలు మిగతా 2లో

ఆఫీసుకు తాళాలు వేసుకొని వెళ్లిన వాళ్లు

## నన్ను చూసేది ఏంది..

వార్త 8లో

జిల్లా అధికారుల నియామకం పై

## విచారణ

వార్త 8లో

రెచ్చగొట్టే పోస్టులు పెడితే

## చర్యలు తప్పవు

వార్త 3లో

# అదుపు తప్పి కూలీల ఆటో బోల్తా



ప్రమాదానికి కారణమైన టాటా ఏసి వాహనం

- 41 మందికి గాయాలు-ఐదుగురి పరిస్థితి విషమం
- టైరు పగిలిపోవడంతో అదుపు తప్పిన ఆటో

**ఆలూరు,మేజర్ న్యూస్:** ఆలూరుకు సమీపంలో హత్తిబెలగల్ గ్రామ సమీపంలో చిప్పగిరి వైపు నుండి హులేబీడుకు వస్తున్న మిరపకాయలు తెంపడానికి వెళ్లిన కూలీల ఆటో ఆలూరుకు సమీపంలో వచ్చేసరికి టైరు పేలిపోవడంతో ఆటోలో ఉన్న దాదాపు మిగతా 2లో







సూర్య

ఆదివారం | 31 మార్చి 2024

## నేడు ప్రజాగళం.. చంద్రన్న ఎమ్మిగనూరు పర్యటన

(మొదటి పేజి తరువాయి)

కర్నూలు జిల్లాలో మరోమారు క్లీన్‌స్వీప్ చెయ్యాలని పిలుపునిచ్చారు. వైకాపా ఖిల్లాగానే గుర్తుండిపోవాలంటూ నీనందించి వెళ్లారు. ఆదివారం ఉదయం తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు చేనేతపురిలో 'ప్రజాగళం' యాత్రలో బాగంగా తేరుబజారులో ప్రచార రథం నుండే సభకు చేరుకుంటారు.. అక్కడ ఎన్నికల ప్రసంగం చేపడతారు.. మాజీ మంత్రి దివంగత బివి మోహన్‌రెడ్డి తనయుడు డాక్టర్ బివి జయనాగేశ్వరరెడ్డిని ఆశీరక్వదించాలని ప్రజలకు వివరిస్తారు.. ఐదేళ్ల జగన్ పాలనపై ప్రజలకు జరిగిన నష్టాలు, కష్టాలు వివరిస్తారు. తేరుబజారుకు బివి సమక్షంలో తెలుగు దండు కదంతొక్క నున్నారు. శుక్రవారం వైకాపా చేపట్టిన జన సమీకరణ నేడు చంద్రన్న యువగళంలో కనిపిస్తుందా.. అని రాజకీయ విశ్లేషకులు ఎదురు చూస్తున్నారు. ఇదిలా ఉండగా మండుతున్న ఎండల వేడిమిలో జన సమీక రణకు ఇరుపార్టీలు పాట్లు తప్పడం లేదు. ఇదిలా ఉండగా కూటమి నేతలు ఇంకా బివి ధరి చేరలేదు.. బాజాపా, జనసేన ముఖ్యనేతలను కలుపుకునే పనిలోనైన బివి చొరువ చూపుతారా లేదా అని పట్టణంలో రాజకీయ ఉద్దండులు చర్చించుకుంటున్నారు.

## సీఎం జగన్ రోడ్‌షోకు విశేష స్పందన

(మొదటి పేజి తరువాయి)

సీఎం జగన్‌కు వేసి ఘనస్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. గ్రామాల్లోని ప్రజలు తండోపతండాలు రోడ్‌షో కార్యక్రమానికి తరలివచ్చారు. రోడ్‌షోకు వచ్చి ప్రజలకు సీఎం జగన్ చిరునవ్వుతో నమస్కరిస్తూ బస్సులో వెళ్లారు. మధ్య మధ్య బస్సు నుండి కింది ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడక్కడ ప్రజలతో సెల్ఫీలు కూడా దిగారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ప్రజలు తమ సమస్యలను సీఎంకు విన్నవించుకున్నారు. పొలాల్లో ఉన్న మహిళలను చూసిన జగన్ బస్సు నుంచి దికి వారితో కూడా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి, మాజీ మహిళా కమిషన్ చైర్మన్ వాసిరెడ్డిపద్మ, వైసీపీఎంపీ అభ్యర్థి బి.వై.రామయ్య, ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీదేవమ్మ, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, స్థానిక నాయకులు తుగ్గలి శ్రీనివాసరెడ్డి, రమణారెడ్డి, మోహన్‌రెడ్డి, జగన్నాథ్ రెడ్డి, పెండేకల్లు భాస్కర్‌రెడ్డి, అట్లా గోపాల్‌రెడ్డి, రాతన మోహన్‌రెడ్డి, రాంకొండ సుధాకర్‌రెడ్డి, చాంద్‌బాష, జిట్టా నగేష్‌యాదవ్, హనుమంతు, నాగభూషణ్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, పులికొండ నాయక్, నారాయణనాయక్ పాల్గొన్నారు.

## అదుపు తప్పి కూలీల ఆటో బోల్తా

(మొదటి పేజి తరువాయి)



ప్రమాదంలో స్వల్ప గాయాలపడిన మహిళలు..

42 మందికి గాయాలు అయ్యాయి. అందులో ఐదుగురు దస్తగిరమ్మ,మస్తానమ్మ,పీరమ్మ, ఉశేనమ్మ,మొద్దిన్‌భిలకు తీవ్ర గాయాలు అయ్యాయి. భాదితులను 108లలో,టిప్పర్‌లలో ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ వైద్యులు తీవ్రంగా గాయపడ్డ భాదితులకు ప్రథమచికిత్సనందించి మెరుగైన వైద్యం కోసం బళ్లారి,ఆదోని,కర్నూలు ఆసుపత్రులకు తరలించారు. చిప్పగిరి మండలంలో మిరపకాయలు తెంపడానికి వెళ్లి వస్తున్న ఆటో మధ్యాహ్నం ఎండ వేడికి ఆటో టైరు పగిలిపోవడంతో ఆటో అదుపుతప్పి పక్కన రోడ్డుపై పడింది. అటుగా వెళ్తున్న వాహనదారులు గాయపడ్డ భాదితులను 108,ప్రైవేటు వాహనాలలో తరలించారు. అయితే అటో డ్రైవర్ అతివేగంగా నడపడంతో టైరు పగిలిందని భాదితులు వాపోయారు. మస్తానమ్మ,దస్తగిరమ్మలకు తీవ్రగాయాలు అయి శ్వాస తీసుకొనుటలో ఇబ్బందులు పడుతుండగా మొద్దిన్ బికి రెండు చేతులు విరిగిపోయాయి. భాదితులంతా ఆలూరు మండలం హులేబీడుకు చెందిన వ్యక్తులు కావడంతో గ్రామస్థులు అంతా ఆసుపత్రికి చేరారు. కుటుంబ సబ్యులు అంతా రావడంతో ఆసుపత్రి భాదితులతో నిండిపోయింది. ఆలూరు ఎస్సై ఓబులేసు కేసు నమోదు చేసుకొని విచారణ చేపడుతామన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తా.. టిడిపి అభ్యర్థి టి.జి భరత్



**కర్నూలు మేజర్ న్యూస్ ప్రతినిధి :** తాను అధికారంలోకి వచ్చాక కర్నూల్లో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ హామీ ఇచ్చారు. నగరంలోని అరోరా నగర్‌లో ఆయన టి.జి భరత్ భరోసా యాత్ర కార్యక్రమం చేపట్టారు. ఇళ్ల వద్దకు వెళ్లి ప్రజలను కలిసి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు చాలా మందికి అందలేదన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక అర్హులకు తప్పకుండా న్యాయం చేస్తామన్నారు. నగరంలో ఉన్న విద్యుత్, డ్రైనేజీ సమస్యలను తప్పకుండా పరిష్కారం చేస్తామన్నారు. తాను రూపొందించిన 6 గ్యారెంటీలు అమలు చేసి ప్రజలకు మెరుగైన పాలన అందిస్తానని చెప్పా రు. నాయకుడు సరైన వ్యక్తి అయితే ప్రజలకు ఇబ్బందులు ఎందుకు ఉంటాయని ఆయన ప్రశ్నించారు. ఇప్పటివరకు మోసపోయింది చాలని.. ఇప్పుడు ప్రజాసేవ చేసేందుకు వచ్చి న తనకు ఓటు వేయాలని కోరారు. ఇక చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే యువతకు ఉద్యోగావకాశాలు పుష్కలంగా ఉంటాయన్నారు. తనకున్న అనుభవంతో కర్నూలుకు పరిశ్ర మలు తీసుకొచ్చి ఉద్యోగాలు కల్పిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇం చార్జి శ్రీధర్, బాలు, జనసేన నాయకులు పవన్,బూత్‌ఇంచార్జీలు,తదితరులు పాల్గొన్నారు.

## జెండా మోసిన ఏ ఒక్క కార్యకర్తకు అన్యాయం జరగదు..

(మొదటి పేజి తరువాయి)

టిడిపిఅధ్యక్షుడుమల్లెలరాజశేఖర్‌లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టిడిపి అభ్యర్థి కోట్ల మాట్లాడుతూ సుబ్బారెడ్డి మా కుటుంబ సభ్యుడని అన్నారు .అందరం సమిష్టిగా పనిచేసి డోన్ లో టిడిపి జెండా ఎగరవేద్దామని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి ధర్మారం సుబ్బారెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా నావెంట నడిచి టిడిపి బలోపేతానికి కృషి చేసిన నాయకులు కార్యకర్తలకి తాను రుణపడి ఉంటానని స్పష్టం చేశారు .కోట్ల కుటుంబంతోనే తాను రాజకీయ ఓనమాలు నేర్చుకున్నానని గుర్తుచేశారు. నియోజకవర్గ అభివృద్ధిపై కోట్లకుటుంబానికి సంపూర్ణ అవగాహన ఉందని తెలిపారు. చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవడమే మనందరి లక్ష్యం అని అందరం కలిసి పనిచేసి కోట్లను భారీ మెజారిటీతో గెలిపించుకుందామని అదేవిధంగా నంద్యాల టిడిపి ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిని కూడా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని కొన్ని రాజకీయ సమీకరణల కారణంగా కోట్ల పోటీ చేయవలసి వచ్చిందని, పార్టీ కోసం ఎంతగానో కష్టపడ్డా ధర్మారం సుబ్బారెడ్డికి టిడిపి అధికారంలోకి వచ్చాక సముచిత స్థానం కల్పిస్తామన్న చంద్రబాబు సందేశాన్ని సభలో తెలిపారు. అదేవిధంగా పార్టీ కోసం రాత్రింబవళ్లు కష్టపడిన సుబ్బారెడ్డి తనయుడు గౌతమ్ రెడ్డి శ్రమ వెలకట్టలేనిది అన్నారు .గౌతమ్ ని చూస్తే తనకు ఎనర్జీ వస్తుందని రాబోయే రోజుల్లో గౌతమ్ కు మంచి భవిష్యత్తు ఉంటుందని బిసి కి కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నేత కోట్ల రాఘవేంద్రరెడ్డి, ధర్మారం గౌతమ్‌రెడ్డి, ధర్మారం భరత్ రెడ్డి,టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, పట్టణ టిడిపి అధ్యక్షులు సీఎం శ్రీనివాసులు, నంద్యాల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు ప్రజా వైద్యశాల మల్లికార్జున, ఆర్‌ఈరాఘవేంద్ర,మెట్టుపల్లిసుదర్శన్,ప్యాపిలి సుంకయ్య,అంకిరెడ్డి, శేక్షావలి చౌదరి, నల్ల మేకల పల్లె సత్యం,లోకేష్ గౌడ్, చక్రపాణి గౌడ్ ,ఆలంకొండ మస్తాన్, అజీజ్ అహ్మద్, ఐటిడిపి పీరా,చికెన్ రాజు,కేబుల్ కిరణ్, చనుగండ్ల కాశి, బబ్లు యాదవ్, శేఖర్ గౌడ్, గుండాల జగన్,తాడురు వీరాంజీ, బోయ వీరాంజి ,పెద్ద కాంతు, చిన్న కాంతు, వలసలరవి,చిన్న మల్కాపురం చంద్ర, కేబుల్ మురళి ,బిఎడ్‌భాష, తిమ్మాపురం సుధాకర్, పార్థురెడ్డి పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన టీడీపీ నాయకులు,కార్యకర్తలు

## నంద్యాలలో పొత్తు ధర్మం ఏదీ..!

(మొదటి పేజి తరువాయి)

రాని పరిస్థితులు ఉన్నాయన్నారు. జిమ్మిక్కులు తెదేపాకే సాధ్యమన్నారు. బహిరంగ సభలు పెట్టలేని స్థితిలో తెలుగుదేశం పార్టీ ఉందన్నారు. టీడీపీ హయాంలో నంద్యాల జిల్లాలో ఫ్యాక్టరీలు మూతపడ్డ విషయాన్ని గుర్తు చేశారు. భూ సేకరణలో శిల్పా కుటుంబానికి చెందిన పొలాలను కోల్పోయామన్నారు. శుక్రవారం ఫరూక్ పాత్రికేయుల సమావేశంలో వెల్లడించిన అంశాలపై ఎమ్మెల్యే శిల్పా ఘాటుగా స్పందించారు. వైసీపీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిమ్మిక్కులు చంద్రబాబుకు అలవాటన్నారు. ఆయనతోపాటు నారా లోకేష్ సమావేశాలకు తండోప తండాలుగా ప్రజలు వస్తున్నారని భ్రమ కల్పిస్తున్నారన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీలు కలసి పోటీ చేస్తుంటే నంద్యాలలో టీడీపీ అభ్యర్థి ఫరూక్ బీజేపీ కండువా ఎందుకు వేసుకోవడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. రోడ్ల విస్తరణలో రాజ్ టాకీస్‌లో భూ సేకరణకు రూ. 1.42 కోట్ల నష్ట పరిహారం పొందారన్నారు. టిడిఆర్ కూడా తీసుకున్నారన్నారు. అందరి కంటే ఎక్కువ నష్ట పరిహారం పొందారన్నారు. నంద్యాలకు ఏం చేశామో సిద్ధం సభలో చెప్పామన్నారు. అలాంటిది జగన్ చెప్పలేదని మాట్లాడటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఎస్ఎస్ ట్యాంక్‌ను మాజీ మంత్రి శిల్పా హయాంలో ప్రారంభించిన విషయాన్ని ఆయన మరచిపోయారన్నారు. మంత్రిగా వివిధ శాఖలకు పని చేసిన ఫరూక్ యువతకు ఎందుకు ఉపాధి అవకాశాలు కల్పించలేకపోయారో చెప్పాలని డిమాండ్ చేశారు. టీడీపీ హయాంలో షుగర్ ఫ్యాక్టరీ, నూలు మిల్లు మూతపడ్డాయన్నారు. అక్కడి కార్మికులకు తెలుగుదేశం ప్రభుత్వం న్యాయం చేయలేదని గుర్తు చేశారు. సుబ్బారెడ్డిపాలెంలో వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు బలవంతంగా కండువాలు కప్పారన్నారు. ముక్కుసూటి రాజకీయాలను చేస్తామని ఫరూక్ పదే పదే చెప్పడాన్ని తప్పు పట్టారు. సిద్ధం సభ సక్సెస్ కావడంతో జీర్ణించుకోలేని ఫరూక్ శిల్పా కుటుంబంపై సీఎం జగన్మోహన్‌రెడ్డిపై అసత్యపు వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. రోడ్ల విస్తరణలో బాధితులకు తమ ప్రభుత్వం రూ. 25 కోట్ల నష్ట పరిహారాన్ని అందించిందన్నారు. పద్మావతినగర్‌లో ఫరూక్ స్థలానికి టిడిఆర్ రూపంలో నష్ట పరిహారాన్ని అందుకున్నారన్నారు. నంద్యాల నియోజకవర్గంలో జిల్లా కేంద్రంతోపాటు మెడికల్ కళాశాల, అర్బన్ హెల్త్ సెంటర్లు, అమృత పథకం, జాతీయ రహదారుల విస్తరణ, గ్రామ, వార్డుల్లో వైఎస్సార్ క్లినిక్‌లు, ఆర్‌బికెలు, రోడ్లు, డ్రైన్లు అనేక అభివృద్ధి కార్యక్రమాలు సాక్ష్యాలుగా కనిపిస్తున్నాయన్నారు. చంద్రబాబు వస్తే కరవు వస్తుందని తాము అధికారంలో ఉంటే వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొని రైతులకు రెండు కార్లకు సాగునీరు అందించామన్నారు. రైతునగరంలో తమ కుటుంబానికి చెందిన పొలాలు భూసేకరణలో కోల్పోయామని 7 ఎకరాలకు కేవలం రూ. 20 లక్షలు మాత్రమే నష్టపరిహారాన్ని పొందామన్నారు. ఫరూక్‌కు ఉన్న స్థలాలు తమకు ఉంటే ఇచ్చేవారమన్నారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన తాము కష్టపడి రాజకీయాల్లో ఉన్నామన్నారు. ప్రజలు ఓడించినా గెలిచినా సేవలు అందిస్తున్నామన్నారు. కరోనా కాలంలో ఫరూక్ ఎక్కడికి వెళ్ళారో చెప్పాలన్నారు. నంద్యాలలో మెడికల్ కళాశాల రావడానికి ఫరూక్‌కు ఎక్కడ సంబంధం ఉందో చెప్పాలన్నారు. 2003లో ప్రతిపాదనలు చేసినట్లు అబూత కల్పన చేస్తున్నారన్నారు. కళాశాల రాకుండా కోర్టుకు వెళ్లింది ఎవరో ఫరూక్ చెప్పాలన్నారు. మార్కెట్ యార్డు కాంప్లెక్స్‌లు నిరుపయోగంగా ఉంటే 2010లో తాము నిబంధనల మేరకు పొంది బాడుగలు చెల్లిస్తున్నామన్నారు. 1989లో కాంప్లెక్స్ నిర్మిస్తే ఫరూక్ ఎందుకు సద్వినియోగంలోకి తీసుకొని రాలేదో చెప్పాలన్నారు. శిల్పా సహకార్ ద్వారా 10 శాతం ధరలను తగ్గించి నిత్యావసర వస్తువులను అందిస్తున్నామన్నారు. పాండురంగాపురంలో రైతుల సమ్మతితోనే మా చిన్నాన్న శిల్పా చక్రపాణిరెడ్డి వెంచర్ వేశారన్నారు. ఆయన మాత్రం రియల్ ఎస్టేట్ భాగస్వామ్యంతో వ్యాపారాలు చేస్తే ఒకవిధంగా తమ కుటుంబం వ్యాపారం చేస్తే మరో విధంగా మాట్లాడటం ఫరూక్‌కే చెల్లిందన్నారు. టీడీపీ విశ్వసనీయత కోల్పోయిందని అందుకే కూటమిగా జగన్‌ను ఢీ కొంటున్నారన్నారు. వైసీపీ పారదర్శక పాలన అందిస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో, నంద్యాలలో వైసీపీ జెండా ఎగుర వేయడం ఖాయమని జోస్యం చెప్పారు. తాము గెలుపు కోసం కాకుండా భారీ మెజార్టీపైనే దృష్టి పెట్టామన్నారు. టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధి పై పుస్తకాలు ఇస్తే చూస్తామన్నారు. ఆయన మంత్రిగా పని చేసిన నందమూరినగర్, వైఎస్ఆర్ నగరాలను ఎందుకు మున్సిపాలిటిలో కలపలేకపోయారో చెప్పాలని డిమాండ్ చేశారు. వాస్తవాలను దాచి పెట్టడం మాని అబద్దాలను చెప్పడం మానుకోవాలని ఫరూక్‌కు హితవు పలికారు.

## ఉగాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీమల్లికార్జున స్వామి వారు, అష్టాదశ శక్తి పీఠాలలో ఒకరైన శ్రీభ్రమరాంబ దేవి అమ్మవారు కలిసి వెలసిన శ్రీశైల మహాపుణ్యక్షేత్రంలో ఉగాది మహోత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు శ్రీశైలం దేవస్థానం ఈఓను ఆదేశించారు. శనివారం కలెక్టర్ చాంబర్‌లో వచ్చేనెల 6 నుంచి 10వ తేదీ వరకు జరిగే ఉగాది మహోత్సవాలు ఏర్పాట్లపై దేవస్థానం ఈఓ పెద్దిరాజు కలెక్టర్‌తో సంప్రదించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీక్రోధినామ సంవత్సర ఉగాది మహోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిల్లా యంత్రాంగం నుంచి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ప్రధానంగా తాగునీరు, పారిశుధ్యం, పార్కింగ్ ప్రదేశాలు, భక్తుల దర్శన క్యూలైన్లు లడ్డు ప్రసాద కౌంటర్లు తదితరాలపై దృష్టి సారించి ఈ మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు సంబంధించి జిల్లా అధికారులతో ఏప్రిల్ 1వ తేదీన భౌతిక సమావేశం ఏర్పాటు చేసి ఆదేశాలు ఇస్తామని కలెక్టర్ తెలిపారు.



# ఏప్రిల్ 1 నుంచి 10వ తరగతి పరీక్షల మూల్యాంకనం

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** పది పరీక్షలు శనివారం నాటితో ముగియడంతో ఇందుకు సంబంధించి మూల్యాంకణం ఏప్రిల్ 1వ తేదీ నుంచి పాణ్యం ఆర్‌జిఎం ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోనే మొదటి సారిగా ఎయిర్ కండీషన్ గదులలో నిర్వహిస్తున్నట్లు ఇందుకు సంబంధించిన నీటి సదుపాయం, వైద్య సదుపాయం, పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. జిల్లాకు దాదాపు 2లక్షల జవాబు పత్రాలు రావడం జరిగింది. వీటిని మూల్యాంకణం చేయడానికి వెయ్యి మంది ఉపాధ్యాయులను విధులకు నియమించడం జరిగిందన్నారు. కావున మూల్యాంకణ విధులకు కేటాయించబడిన ఉపాధ్యాయులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు. 1వ తేదీ నుంచి 8వ తేదీ వరకు కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

**ముగిసిన వృత్తివిద్య పరీక్షలు:** రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించబడిన పది పరీక్షలలో భాగంగా శనివారం నంద్యాల జిల్లాలో వృత్తివిద్య పరీక్ష ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య పరీక్షలు నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి సుధాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నంద్యాల జిల్లాలో 30పరీక్షా కేంద్రాలలో 3,259విద్యార్థులకు గాను 3,145మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని 114మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 3ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 12 పరీక్షా కేంద్రాలను సందర్శించడం జరిగిందన్నారు. 12 పరీక్షల కేంద్రాలను తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు.

# వృత్తి రీత్యా వైద్యుడైనా సామాజిక కార్యకర్త డాక్టర్ మధు


మాట్లాడుతున్న డాక్టర్ మధుసూధనరావు


డాక్టర్ మధుసూదనరావును సన్మానిస్తున్న శ్రీరామకృష్ణ విద్యాసంస్థల యాజమాన్యం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయస్థాయి లైఫ్‌టైం అచీవ్‌మెంట్ పురస్కారం అందుకున్న రెండు తెలుగు రాష్ట్రాలలో మొట్టమొదటి ఇఎన్‌టి వైద్యుడు డాక్టర్ మధుసూధన్‌రావు సన్మాన సభను నిర్వహించారు. ఈకార్యక్రమానికి కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, కళాశాల సెక్రటరీ విజయకుమారి, డైరెక్టర్ హేమంత్‌రెడ్డి, ఎస్టేట్ మేనేజర్ ప్రగతిరెడ్డిలు పాల్గొనగా ముఖ్య అతిథులుగా డాక్టర్ మధుసూధన్‌రావు, డాక్టర్ సింధు, డాక్టర్ వసుంధర, డాక్టర్ మనిదీప్, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా డైరెక్టర్ హేమంత్‌రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ మధుసూధన్‌రావు వృత్తిరీత్యా వైద్యుడైనా మంచి సామాజిక కార్యకర్త అని అంతేకాకుండా ఆయనలో ఒక కళాకారుడు ఉన్నాడని కళారాధన వేదికగా ఎన్నో సాంఘిక సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రతి సంవత్సరం వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా గత 34సంవత్సరాల నుంచి వెయ్యి మందికి పైగా రోగులకు ఉచిత వైద్యం అందించారు. పుట్టుకతో చెవిటి, మూగ ఉన్న పిల్లలకు ఆయన ప్రత్యేక వైద్యంతో వారిని బాగు చేశారన్నారు. కళాశాల ఎస్టేట్ మేనేజర్ ప్రగతిరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ మధుసూధన్ యువతకు ఒక మంచి ఆదర్శమని వీరి గొప్ప వైద్యం మంచి చికిత్స వల్ల ఎందరో తమ జీవితాలను సంతోషంగా జీవిస్తున్నారన్నారు. నంద్యాలలో ఎంతో దుర్భరంగా ఉన్న శ్మశాన వాటికను వారి సొంత డబ్బులతో బాగుపరిచి ఎందరికో ప్రేరణగా మారారని అలాంటి వారు ప్రతి ఒక్కరికి ఒక మార్గదర్శనం అన్నారు. డాక్టర్ మధుసూధన్‌రావు మాట్లాడుతూ కార్పొరేట్ సామాజిక బాధ్యత, వ్యక్తిగత సామాజిక బాధ్యత ప్రతి ఒక్కరికి ఉండాలన్నారు. 1991లో నంద్యాలలో మధుమణి ఆసుపత్రిని స్థాపించామని, సమాచార నైపుణ్యాలలో అత్యంత శక్తివంతమైన ఆయుధం మాట వ్యక్తిత్వం గురించి తె లుపుతూ వాటిలో వస్త్రం, వాచకం, వర్చస్సు, విద్య, వినయం ముఖ్యమన్నారు. అనంతరం అతిథులను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఈకార్యక్రమానికి అదనపు బాధ్యతగా శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల నిధి నుంచి సమాజ నిర్మాణ సమితికి రూ. 50వేలు పూర్వ విద్యార్థుల సంఘం సెక్రటరీ ఇంతియాజ్ అహమ్మద్, మధుభాస్కర్, చిలకల బాలరాజు, జాఫర్‌హుసేన్ చేతుల మీదుగా కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ రామకృష్ణారెడ్డికి అందజేశారు.

# సమాచార శాఖలో ఏవి సేవలు మరువరానివి


సమాచార శాఖ సూపర్‌వైజర్ శ్రీనివాసులును సన్మానిస్తున్న దృశ్యం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** సమాచార, పౌర సంబంధాల శాఖ లో వివిధ హోదాల్లో మూడు దశాబ్దాలకు పైగా పనిచేసి నంద్యాల డీపీఆర్‌ఓ కార్యాలయంలో పదవీ విరమ చేస్తున్న ఏవి సూపర్‌వైజర్ బి.శ్రీనివాసులన కార్యాలయ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. శనివారం కలెక్టరేట్‌లోని సమాచారం పౌరసంబంధాల శాఖ కార్యాలయంలో వీడ్కోలు సభ నిర్వహించి కార్యాలయ సిబ్బంది ఆయనకు వీడ్కోలు పలికారు. 1991సంవత్సరంలో పబ్లిసిటీ అసిస్టెంట్‌గా విధుల్లో చేరి వివిధ హోదాల్లో పనిచేసి ప్రతి ఒక్కరితో సన్నిహిత సంబంధాలు ఏర్పర్చుకుని అందరి మన్ననలు పొందారని డీపీఆర్‌ఓ మల్లికార్జునయ్య తెలిపారు. పనిచేసిన ప్రతి ప్రదేశంలో వివాదరహితుడిగా ఉండడమే కాకుండా అందరి అభిమానాలను చూరగొన్నాడని కొనియాడారు. అనంతరం కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ వరప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ రామ్‌చరణ్, టైపిస్టులు సందీప్‌కుమార్, పుల్లయ్య, డ్రైవర్ త్రినాథ్, ఇతర కార్యాలయ సిబ్బంది ఆయనను ఆత్మీయతతో శాలువా కప్పి సన్మానించారు.

# ఏప్రిల్ 1 నుంచి వేసవి ఉచిత యోగ శిక్షణా తరగతులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని మున్సిపల్ పార్క్‌లో ఉన్న ఆయుష్ యోగ కేంద్రంలో ఏప్రిల్ 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు సోమవారం ఉదయం 5.20నిమిషాల నుంచి 6.30నిమిషాల వరకు యోగ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఖండే ఆనంద్ గురూజీ తెలిపారు. ఈ శిక్షణ కాలంలో ఆసనాలు, ప్రాణాయామం, క్రియలు, ధ్యానం నేర్పబడునని తెలిపారు. అలాగే నడుము నొప్పి, ఊబకాయం, బీపీ, షుగర్, థైరాయిడ్, పీసీఓడి, గ్యాస్ ట్రబుల్, అల్సర్, ఎసిడిటీ, మలబద్దకం ఇలా అనేక రకాల సమస్యలతో బాధపడుతున్న వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకుని వైద్య పరీక్షలు చేయించి వారి సమస్యలు తొలగించుటకు గ్రూపుల వారీగా చేసి వారికి తగ్గ ఆసనాలు క్రియలు ప్రాణాయామం నేర్పబడునని, శిక్షణ అనంతరం మరలా వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కింద కూర్చోలేని వారికి బల్లలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా యోగా అనంతరం ప్రతిరోజూ ఉదయం కూరగాయల రసం, 20రకాలతో కూడిన పండ్లు, కూరగాయలు, మొలకెత్తిన గింజలు, డ్రై ఫ్రూట్స్‌తో అమృత ఆహారం, సాయంత్రం 7.30కి 10రకాల సీజనల్ ఫ్రూట్స్ ఇవ్వబడునని తెలిపారు. స్త్రీ, పురుషులు అందరూ కుటుంబ సమేతంగా హాజరుకాగలరని తెలిపారు.

## క్రైమ్ స్పాట్

# అడవి దుప్పిని వేటాడిన కుక్కలు

**- దుప్పి మృతి**


మహానంది తెలుగుగంగ కాల్వలో కుక్కలు అడవి దుప్పిని వేటాడుతున్న దృశ్యం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది సమీపంలోని తెలుగుగంగ కాల్వలో అడవి దుప్పిని కుక్కలు వేటాడాయి. అడవి ప్రాంతం నుంచి త్రాగునీటి కోసం తెలుగుగంగ కాల్వ వద్దకు రాగా కుక్కలు ఆ అడవి దుప్పిని వేటాడినట్లు గ్రామస్తుల ద్వారా తెలిసింది. కుక్కల వేటలో దుప్పి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. వన్యప్రాణులు వేటగాళ్ళ వేటకు, కుక్కల వేటకు మృత్యువాత పడుతుంటే అటవీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు గుప్పిస్తున్నాయి. వన్యప్రాణుల సంరక్షణ పేరుతో లక్షల రూపాయలు నల్లమల అటవీ ప్రాంతంలోని టోల్ గేట్ల ద్వారా వసూలు చేస్తున్నారు. అడవిలో వన్యప్రాణుల త్రాగునీటి కోసం ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవడంతో వన్యప్రాణులు త్రాగునీటి కోసం విలవిలలాడుతున్నాయి. అవి గ్రామాల సమీపంలోకి రావడంతో వేటగాళ్ళు, కుక్కలు వెంటాడుతున్నాయన్నారు. ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాదంలో రెండేళ్ల బాలుడు మృతి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని హుసేనాపురం గ్రామ సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండేళ్ల బాలుడు మృతిచెందాడు. వివరాల్లోకి వెళితే.. ఓర్వకల్లు మండలం కనుమడకల గ్రామానికి చెందిన పరశురాం తన మరదలు పెళ్లికి నంద్యాలకు తిరిగి వస్తుండగా హుసేనాపురం గ్రామ సమీపంలో వెనుక వైపు నుంచి ఏపీ21టీఎ0899 నెంబరు గల బస్సు పరశురాం బైక్‌ను ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న పవన్‌కుమార్(02) కింద పడి అక్కడికక్కడే మృతిచెందాడు. భార్య శిరీషకు, రెండవ కుమారుడుకు స్వల్పగాయాలయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ రాజారెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


మాట్లాడుతున్న వాల్మీకి నాయకులు

# వాల్మీకి అభ్యర్థుల గెలుపుకు కృషి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** రానున్న ఎన్నికల్లో వాల్మీకులకు కేటాయించిన సీట్లలో పార్టీలకు అతీతంగా ఎన్నికల్లో గెలిపించుకోవడానికి కృషి చేస్తామని ఎంవీఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు బోయ పులికొండన్న పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు వాల్మీకులకు ఎమ్మెల్యే, ఎంపి సీట్లు కేటాయించడం సంతోషకరమన్నారు. వారి గెలుపుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లికార్జున, కుమార్, శ్రీనివాసులు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తాం


టిడిపి అభ్యర్థి వీరభద్రగౌడను కలిసిన టిడిపి నాయకులు

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగురవేసి చంద్రబాబుకు కానుక అందిస్తామని ఆలూరు టిడిపి అభ్యర్థి వీరభద్రగౌడు అన్నారు. శనివారం ఆలూరులో పార్టీ కార్యాలయం నందు ఆయా గ్రామాలనుండి వచ్చిన టిడిపి నాయకులతో వారు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మొలగవల్లికి చెందిన టిడిపి నాయకులు రామకృష్ణ,యువరాజు,నాగరాజులు,ఆలూరుకు చెందిన టిడిపి సీనియర్ నాయకులు నరసప్ప,ముద్దరంగయ్య,నెట్టెప్ప,రామాంజి నేయులు,నారాయణలు వారికి పూలమాల వేసి సత్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఆలూరులో టిడిపి జెండా 25 ఏళ్లుగా ఎగురవేయలేక పోయామని ఇప్పటికైనా నియోజకవర్గ టిడిపి నాయకులు,కార్యకర్తలు అంతా ఏకమై టిడిపి విజయానికి సహాయం పలకాలని వారు కోరారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# వడ్డీ మాఫీ పన్నుల బకాయి చెల్లింపుకు నేడు ఆఖరు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీ మాఫీ చెల్లింపు ఆదివారం చివరి రోజు అని నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవతేజ శనివారం తెలిపారు. పన్నులు వసూలు కోసం ఆదివారం కూడా కౌంటర్లు పనిచేస్తాయన్నారు. ఈ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

సూర్య
ఆదివారం | 31 మార్చి 2024

# కొత్తూరు సుబ్బరాయుడు హుండీ లెక్కింపు

**– రూ. 12.60 లక్షల ఆదాయం**

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా పాణ్యం మండలం ఎస్ కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రమణ్యేశ్వరస్వామి దేవస్థానం నందు శనివారం హుండి లెక్కించారు. ఈ హుండి లెక్కింపులో రూ.12,60,951లు నగదు, 12.300 గ్రాముల బంగారం, 1.102 కేజిల వెండి ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో ఎం రామకృష్ణ తెలిపారు. గత జనవరి 25వ తేదీ నుంచి నేటి వరకు ఈ ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు. ఈ హుండి లెక్కింపులో నంద్యాల డివిజన్ దేవాదాయ శాఖ తనిఖీ అధికారి శశికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కృష్ణారెడ్డి, వీరయ్య స్వామి, శివరామిరెడ్డి, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, నందివర్గం బ్యాంక్ అధికారులు, నంద్యాల సేవా సంఘం మహిళలు, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


హుండిని లెక్కిస్తున్న అధికారులు

# 36వ వార్డులో ఎన్నికల ప్రచారం


ప్రజలతో మాట్లాడుతున్న కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు అర్బన్ పరిధిలోని 36వవార్డులో పాణ్యం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిన జగన్‌ను మరోసారి సీఎంగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, కార్పొరేటర్ సంగాల సుదర్శన్‌రెడ్డి, వైసీపీ నాయకులు పెద్దపాడు శ్రీధర్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రన్ ఫర్ జీసస్ విజయవంతం

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్:** నగర యూనైటెడ్ చర్చ్‌ల ఆధ్వర్యంలో సిటీ పాస్టర్ అసోసి యేషన్ సహకారంతో శనివారం రాకుడ్ చర్చిలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించారు. కమిటీ చైరమ్న్ సజీవరాజు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఏసు మరణంలో సకల లోప పాపుల రక్షణ రథం జరిగిందన్నారు. ర్యాలీలో పెద్ద ఎత్తున క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అబ్రహం లింకన్, రేవ్‌ఫ్రిడి పాల్, సురేష్, డేవిడ్‌పాల్, దాసు, ఫ్రెడీ పాల్, ఆనందరావు, జీవన్, అనిల్‌కుమార్, శామ్యూల్, వేణు, బాలరాజు, సురేష్, భాను, జైపాల్, అరుణ్, రవి, విజయకుమార్, మోజెస్‌లు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

# మేము సిద్ధం సభలతో ప్రజల్లో, కార్యకర్తల్లో జోష్

**జగనన్నకు తిరుగులేదంటున్న వైసిపి ఇన్‌ఛార్జి విరుపాక్షి**


వైసిపి కార్యకర్తలతో ఆలూరు ఇంచార్జి విరుపాక్షి

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో మేము సిద్ధం సభలతో ప్రజల్లో,కార్యకర్తల్లో జోష్ నింపారని ఆలూరు వైసిపి ఇంచార్జి విరుపాక్షి అన్నారు.శనివార ం వారు విలేకరులతో మాట్లాడుతూ సిద్ధం సభలకు వస్తున్న ప్రజాకర్శన చూసి టిడిపి నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయని అన్నారు.రాష్ట్రంలో జగనన్నకు తిరగులేదని మరోసారి ముఖ్యమంత్రి పదవి ఖాయమని అన్నారు.ఆలూరు వైసిపి జెండా ఎగురవేసి జగన న్నకు కానుక అందిస్తామని అన్నారు. నవరత్నాలతో పాటు 130 సంక్షేమ పథకాలు అందించిన జగన్‌కు ప్రజలంతా బటన్ నొక్కడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. జగన్ ఇచ్చిన మాట ప్రకారం రాజధానుల వికేంద్రీకరణతో పాటు కర్నూలు జిల్లాకు న్యాయశాస్త్ర యూనివర్శిటి అందించారని అలాగే హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆదోనిలో మెడికల కాలేజి వేదావతి,నగరడోణ రిజర్వాయర్‌లతో పాటు ఎల్ఎల్‌సి ఆధునీకరణ పనులు చేపడుతామన్నారు.వచ్చే ఎన్నికల్లో ప్రజలు సిఎంగా జగనన్న చేయడానికి సిద్ధంగా ఉన్నారని దానికోసం రాత్రి,పగలు అహర్నిషలు కష్టపడుతున్నామని అన్నారు.అలాగే హొలగుందకు చెందిన ప్రజలు కొందరు విరుపాక్షి సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. ఎన్నికలు దగ్గరపడేకొద్ది వైసిపిలోకి వలసలు వస్తున్నాయని టిడిపి కాళీ అవుతుందన్నారు.


విరుపాక్షిని సన్మానిస్తున్న హొలగుంద వైసిపి నాయకులు

దశాబ్దాలుగా కర్నూలులో క్రీడలను

# ప్రోత్సహిస్తోంది టీజీ కుటుంబమే: టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలులో రాజకీయాలతో సంబంధం లేకుండా దశాబ్దాలుగా క్రీడలను తాము ప్రోత్సహిస్తున్నామని కర్నూలు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. నగరంలోని మౌర్య ఇన్‌లో ఆయన కార్యాలయంలో కర్నూలు జిల్లా క్రీడా సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ నగరంలో క్రీడలకు తాము ఎక్కువ ప్రాధాన్యత ఇస్తామన్నారు. తన తండ్రి టీజీ వెంకటేష్ రాజకీయాల్లోకి రాకముందు నుంచే క్రీడలకు సహకారం అందిస్తూ వచ్చారన్నారు. రాజకీయ ప్రవేశం చేసిన తర్వాత తమ టీజీవీ సంస్థలతోపాటు ప్రభుత్వ పరంగా క్రీడా రంగం అభివృద్ధి, క్రీడాకారుల చేయూతనిచేచందుకు పెద్దపీట వేశారన్నారు. ఇప్పుడున్న నాయకులు చేసింది గోరంత అయితే చెప్పుకునేది కొండంతా ఉండదన్నారు. ప్రతి ఒక్కరూ ఈ ఎన్నికలోల మంచి చేసే తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఓట్ల కోసం నెలరోజులుగా ప్రజలతో తిరుగుతున్న నాయకులను నమ్మవద్దన్నారు. ఎలాంటి సహాయం కావాలన్నా ముందడి అండగా ఉంటున్న తమను ప్రోత్సహిసేతపెద్ద ఎత్తున ప్రోత్సాహించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆయా క్రీడాల సంఘాల ప్రతినిధులు టీజీ భరత్‌కు మద్ధతు పలికారు.


క్రీడా సంఘాల ప్రతినిధులతో టీజీ భరత్

# శేషప్ప సేవలు అభినందనీయం

**- ఉద్యోగ విరమణ పొందిన శేషప్పకు ఘన సన్మానం**
**- ప్రతి ఉద్యోగికి విరమణ సహజం**
**- జడ్పీ సీఈవో జి.నాసరరెడ్డి**



**కర్నూల్ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** శేషప్ప సేవలు అభినంద నీయమని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి జి నాసర రెడ్డి అన్నారు. శనివారము జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో కర్నూలు జిల్లా పరిషత్ లోని సీనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయనకు సన్మాన సభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పి సీఈవో జీ నాసర్ రెడ్డి, డిప్యూటీ సీఈవో కే.వెంకటసుబ్బారెడ్డి, పి.ఆర్.ఈ.ఈ రామకృష్ణారెడ్డి, పి.ఆర్.డి.ఈ మహేశ్వర్‌రెడ్డి, డి.ఎల్.డి.ఓ మాధవిలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఈవో నాసారెడ్డి మాట్లాడుతూ బీపీ శేషప్ప 43 సంవత్సరాలు విది నిర్వహణలో అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలు పొందారాని తెలిపారు. శేషప్ప తెలిసింది చేస్తారని, తెలియంది తెలుసుకొని చేయడానికి కృషి చేస్తారని అన్నారు. ఈ లక్షణం శేషప్పకు ఉండటం గొప్ప విషయమని అభివర్ణించారు. శేషప్ప శేష జీవితం సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. డిప్యూటీ సిఈఓ కే వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ శేషప్ప తన కుటుంబాన్ని, ఉద్యోగాన్ని తనదైన శైలిలో నిర్వర్తించాలని కొనియాడారు. అనంతరం శేషప్ప మాట్లాడుతూ తాను పదవ తరగతి వరకు మాత్రమే చదువుకున్నానని, విధి నిర్వహణలో తన వంతు బాధ్యతగా పనిచేశానని పేర్కొన్నారు. తాను పొందిన వేతనానికి తన సేవ చాలా తక్కువగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. అనంతరం బిపి శేషప్ప దంపతులను జిల్లా పరిషత్ సిబ్బంది, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, తోటి ఉద్యోగులు దృశ్యాలువా, పూల పూలమాలలతో సన్మానించి సత్కరించారు. కార్యక్రమం లో జడ్పీ చైర్మన్ సీసీ అశ్విని కుమార్, ఏఓ మురళి రెడ్డి, తిరుమలేష్ రెడ్డి ఇబ్బంది కుటుంబ సభ్యులు అభిమానూలు పాల్గొన్నారు.

# షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ బలోపేతానికి కృషి


నియామక పత్రాలను అందజేస్తున్న కాంగ్రెస్ ఇంచార్జీ

**ఆదోనిరూరల్, మేజర్‌న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ పీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని కాంగ్రెస్ ఇంచార్జి నీలకంతప్ప పేర్కొన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే మన లక్ష్యమన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు బాబు రావు అధ్యక్షతన ఆదోని కాంగ్రె స్ పట్టణ నూతన అధ్యక్షుడు సాయినాథ్, పట్టణ ఉపాధ్యక్షులుగా రామన్న యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఫారూక్, ఎస్సీసెల్ పట్టణ అధ్యక్షుడుగా మాణిక్యరాజు, నూతన కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలకంతప్ప మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో ప్రతి కార్యకర్తకు ప్రజాసేవకుతగ్గ గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ యువజనరాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతిరావు, ఐఎన్‌టీయుసీ జిల్లా ఉపాధ్యక్షుడు జయరాం, మద్దిలేటి, బండారి తాయన్న, తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి విజయం తథ్యం

**- రాష్ట్రంలో ఫ్యాను గాలికి తిరుగులేదు**
**- సీఎంగా జగన్ ప్రమాణం జరిగిన వెంటనే తాగునీటి సమస్యకు పరిష్కారం**

**కోడుమూరు, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన బస్సు యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారని, జరగనున్న ఎన్నికల్లో వైసిపి విజయ శంఖారావం పూరించడం ఖాయమని వైయస్ జగన్మోహన్ రెడ్డి రెండవసారి జరిగే ప్రమాణ స్వీకారాన్ని ఎవ్వరూ అడ్డుకోలేరని కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, వైసీపీ అభ్యర్థి ఆదిమూలపు సతీష్ లు అన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరులో జరిగిన సిద్ధం సభకు, బస్సు యాత్ర సందర్భంగా వచ్చిన వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కోడుమూరు నియోజకవర్గంలో అపూర్వ స్వాగతం లభించిందని, సిద్ధం సభను విజయవంతం చేసిన నియోజకవర్గంలోని వైసిపి పార్టీ నేతలకు, కార్యకర్తలకు, అభిమానులకు, ప్రజలకు, మహిళలకు, వృద్ధులకు, ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. మండుటెండను సైతం లెక్కచేయక కదలి వచ్చిన అశేష జనవాహిని చూస్తే ఇట్టే అర్థమవుతుందని రాష్ట్రంలో ఫ్యాను గాలికి తిరుగు లేదని వైయస్ జగన్మోహన్ రెడ్డి రెండవసారి ముఖ్యమంత్రి కావడాన్ని ఎవరు ఆపలేరని వారు జోస్యం చెప్పారు. బస్సు యాత్రల సందర్భంగా జగన్మోహన్ రెడ్డి తో నియోజకవర్గంలోని సమస్యలను చర్చించడం జరిగిందని వాటి పరిష్కారానికి ప్రమాణ స్వీకారం అనంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. నియోజకవర్గంలోని సాగునీటి, త్రాగునీటి సమస్యను, కోడుమూరులో జిల్లా వైద్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి వైయస్ జగన్ తో చర్చించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రఘునాథ్ రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మండల కన్వీనర్ రమేష్ నాయుడు, మాజీ ఉప సర్పంచ్ ప్రవీణ్, ఉప సర్పంచ్ మాదులు, మాజీ ఎంపిటిసి రాఘవేంద్ర, లింగమయ్య, లింగమూర్తి, శ్రీనివాస్ ఆచారి, తదితరులు పాల్గొన్నారు.



## బీసీలను జగన్ అణగదొక్కితే
# చంద్రబాబు పెద్దపీట వేశారు

★ ఆలూరు టీడీపీ అభ్యర్థి వీరభద్రగౌడ


ఎల్లార్తి దర్గాలో తాతలను దర్శించుకుని వస్తున్న వీరభద్రగౌడ

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** బీసీలను జగన్‌మోహన్‌రెడ్డి అణగదొక్కితే టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పెద్ద పీఠం వేశారని ఆలూరు నియోజిక వర్గ టీడీపీ అభ్యర్థి బి.వీరభద్రగౌడ అన్నారు. శనివారం మండలంలో ఆయన సుడిగాలి పర్యటన చేశారు. ఎల్లార్తి గ్రామంలో కొలువైన శేక్షావలి, షాషవలి తాతలను దర్శించుకున్నారు. హొళగుందలో శ్రీ సిద్దేశ్వరస్వామిని దర్శించుకున్నారు. స్థానిక రైస్ మిల్లులో ఏర్పాటు చేసిన కార్యాక్రమంలో ఆయన మట్లాడుతూ 2014 ఎన్నికల్లో 1919 స్వల్ప ఓట్లతో ఆపజయం పాలైయ్యానని మళ్లీ ఇప్పుడు అధినేత చంద్రబాబునాయడు అవకాశం కల్పించారని టీడీపీ, బిజేపీ, జనసేనా నాయకులు, కార్యాకర్తలు కలిసికట్టుగా నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే అందరికి రుణపడి ఉంటానన్నారు. చంద్రబాబునాయుడు మరో సారీ అవకాశం కల్పించడంతో నా అదృష్టంగా భావిస్తానని చెప్పారు.నియోజిక వర్గంలో అన్ని మండలాలకు చెందిన నాయకులు ఎమ్మేల్యే అయ్యారని ఒక్క హొళగుంద మండలం నుండి కాలేదన్నారు. నేను మండలం నాయకుడిని కాబట్టి ప్రతి ఒక్కరు ఆదరించి ఎమ్మేల్యేను చేస్తే అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. హగరి వేదావతి నదిలో ప్రజేక్టు నిర్మిస్తే లక్షా ఎకరాలకు సాగు నీరు అందతాయని రైతులు కష్టలు తీరుతాయన్నారు. ప్రాజేక్టు గురించి వైసీపీ ప్రభుత్వం విస్మరించిందని ఎద్దేవా చేశారు. కూటమితో భరిలో దిగామని అందరు విజయానికి సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నాయకులకు ఆయన సన్మానం చేశారు. ప్రతి ఒక్కరిని కలుపుకుని పోతాతనని చెప్పారు. మండలంలోని కొంత మంది నాయకుల ఇండ్లకు వెళ్లి కలిసి విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యాక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు గోవిందగౌడ్, పంపాపతి, కాడసిద్దప్ప, గిరి మల్లేశ్‌గౌడ, మల్లికార్జునగౌడ, దిడ్డి వెంకటేశ్, దిడ్డి నాగప్ప, వీరనగౌడ్, గవిసిద్దప్ప, బసవ, బిజేపీ నాయకులు చిదానంద, జక్కన్నచారి, ఎఈఎన్ ప్రసాద్, మహేశ్, ఉలిగన్న, జనసేన పార్టీ నాయకుడు అశోక్, చిన్న, రాజు, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యాకర్తలు పాల్గోన్నారు.


హొళగుందలో మాట్లాడుతున్న టీడీపీ అభ్యర్థి వీరభద్రగౌడ

## దళిత ద్రోహి చంద్రబాబు

**కల్లూరు, మేజర్‌న్యూస్:** దళిత ద్రోహి చంద్రబాబునాయుడు అని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివసందెపోగు అన్నారు. శింగనమల నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి వీరాంజనేయులుపై చంద్రబాబునాయుడు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం కల్లూరు పరిధిలోని చెన్నమ్మసర్కిల్‌లో నల్లరిబ్బన్లు ధరించి చంద్రబాబు డౌన్‌డౌన్ అంటూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా శిసందేపోగు శివ మాట్లాడుతూ చంద్రబాబుకు ఎస్సీలంటే చులకనగా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును ఎస్సీలు ఇంటికి పంపడం ఖాయమన్నారు. కార్యక్రమంలో దాసరి మోహన్, రాజు, రాజేష్, మనోరాజు, కాశపోగు సురేష్, రాజేష్, భైరాపురం రాజు, గోపినాథ్, నాయుడు ముళ్ల హుసేన్‌సాహెబ్, బాష, వీరేష్ పాల్గొన్నారు.


నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

## ఇసుక మాఫియా వల్లే కర్నూలు నగరానికి నీటి సమస్య


మాట్లాడుతున్న సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** వైసీపీ నాయకుల ఇసుప మాఫియా కారణంగానే కర్నూలు నగరానికి నీటి సమస్య ఏర్పడిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం తన కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. సీఎం జగన్ అనుభవ రహిత్యం, చేతగాని పాలన వల్ల కర్నూలు చుట్టూ నీరు ఉన్నప్పటికీ నగర ప్రజలకు తాగునీరు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. గతంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ముందు చూపుతో కర్నూలుకు తాగునీటి సమస్య రాకుండా అన్ని చర్యలు చేపట్టారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటుతో వైసీపీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. కర్నూలు ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

## ప్రశాంత ఎన్నికలే లక్ష్యం: ఎస్పీ

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** జిల్లాలో సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించే లక్ష్యంగా పో లీసు శాఖ పనిచేస్తుందని జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ అన్నారు. శనివారం కర్నూలు తాలూకా పోలీసుస్టేషన్ పరిధిలోని ఆర్.కె.దుద్యాల, తొలిశాపురం గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసు కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాలూకా ఎస్ఐ పీరయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


పోలీసు కవాతు నిర్వహిస్తున్న దృశ్యం

## చంద్రబాబుతోనే ముస్లింలకు సంక్షేమం, అభివృద్ధి: టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ముస్లింలకు అన్ని విధాల మేలు చేసింది ఒక్క తెలుగుదేశం పార్టీయేనని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. శనివారం కర్నూలు నగరంలోని గడ్డలో వార్డు నాయకులు జవాద్, సిరాజ్ బృందం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ముస్లింలకు ఉపవాస దీక్షలు విరమింపజేశారు. గతంలో చంద్రబాబునాయుడు ముస్లిం సంక్షేమం, అభివృద్ధి కోసం ఎంతో చేశారన్నారు. ఈ ఐదేళ్లలో ముస్లింలు ఎంతో నష్టపోయారన్నారు. జిల్లాలో ఉర్దూ యూనివర్సిటీ చంద్రబాబునాయుడు ఏర్పాటు చేస్తే ఈ ప్రభుత్వంలో నిర్మాణానికి అడుగులు పడలేదని మండిపడ్డారు. రంజాన్ తోఫాను సైతం ఈ ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా ముస్లింలు ఈ ఐళ్లలో జరిగిన పరిస్థితులను గమనించాలని కోరారు. మళ్లీ తెలుగుదేశం ప్రభుత్వం వసేతనే ముస్లింల జీవితాలు బాగుపడతాయన్నారు. కర్నూలులో ముస్లింలకు తాను అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు శ్రీనివాసమూర్తి, సీనియర్ నేతలు మన్సూర్‌అలీఖాన్, హమీద్, వార్డు ఇన్‌చార్జి ఇబ్రహీం, ముఖ్య నాయకులు, బూత్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య తలెత్తకుండా
# చర్యలు తీసుకోవాలి : కలెక్టర్


కలెక్టర్ శ్రీనివాసులు

**నంద్యాలకల్చరల్, మేజర్‌న్యూస్ :** వేసవికాలంలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్‌ను కలెక్టర్ శ్రీనివాసులు ఆదేశించారు. తాగునీటి సమస్యల పరిష్కారానికి ఎస్ఈ కార్యాలయంలో ఫిర్యాదులు విభాగం ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో ఎక్కడ తాగునీటి సమస్య ఏర్పడినా 08514-244424కు కాల్ చేసిన వెంటనే అధికారులతో తనిఖీలు చేయించి తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ నీటి సరఫరా విభాగపు అధికారులు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి తాగునీటి పథకాలను పరిశీలించి ఎక్కడైనా మరమ్మతులు ఉంటే చేపట్టాన్నారు. పైపులైన్ల లీకేజీలు, బోర్ల మరమ్మతులు ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. వేసవి ఉష్ణోగ్రతలు తీవ్రస్థాయిలో పెరుగుతున్న కారణంగా వడదెబ్బకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎండ తీవ్రత వడ గాల్పులకు గురికాకుండా సరైన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అత్యవసర సమయాల్లో తప్ప బయటకు వెళ్లకూడదన్నారు. నిరంతరం నీరు లేదా మజ్జిగను సేవించాలన్నారు.

# న్యాయమూర్తులకు వర్క్‌షాప్


వర్క్‌షాప్ నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు లీగల్, మేజర్‌న్యూస్:** ఉన్నత న్యాయ స్థానాల ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా కోర్టులో న్యాయమూర్తులకు శనివారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ హైకోర్టు నాయయమూర్తి జస్టిస్ కె.సురేష్‌రెడ్డి నేతృత్వంలో కర్నూలు జిల్లా వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న న్యాయమూరుత్లకు సివిల్ సూట్‌లపై రివ్యూ నిర్వహించారు. అనంతరం ఏపీ జ్యూడీషియల్ అకాడడమీ అదనపు డైరెక్టర్ చక్రవర్తి, విశ్రాంత జిల్లా ప్రధాన న్యాయమూర్తి శివప్రసాద్, కర్నూలు జిల్లా ప్రధాన నాయయమూర్తి ఎన్.శ్రీనివాసరావు రివ్యూ సమావేశానికి హాజరైన న్యాయమూర్తులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి శ్రీనివాసకుమార్, ఆదోని రెండవ అదనపు న్యాయమూర్తి సుధా, నంద్యాల మూడవ అదనపు న్యాయమూర్తి వాసు, కర్నూలు జిల్లా 6వ అదనపు న్యాయమూర్తి పాండురంగారెడ్డి, జిల్లా 7వ అదనపు న్యాయమూర్తి రాంభూపాల్‌రెడ్డి, ఏసీబీ జడ్జి సునిత, పర్మనెంట్ లోక్‌అదాలత్ న్యాయమూర్తి హరినాథ్, న్యాయమూర్తులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీలక్ష్మీ మాధవస్వామి రథోత్సవం

**కోడుమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని గోరంట్ల గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీ మాధవ స్వామి రథోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్ర ఉచ్చరణలతో మంగళ వాయిద్యాలతో స్వామివార్ల ఉత్సవ విగ్రహాలు రథం పై ఆసీనులైన ఉత్సవమూర్తులను రాత్రంతా దివిటీలతో కాపలా కాశారు. మన్నెంగుంట గ్రామం నుండి తీసుకువచ్చిన ఇనుప గొలుసులను శ్రీ లక్ష్మీ మాధవ స్వామి దేవాలయంలో ప్రత్యేకమైన పూజలు జరిపారు. అనంతరం గొలుసులను రథానికి తగిలించడంతో పూజారులు రథానికి ప్రత్యేకమైన పూజలు జరిపి, హారతులు అందించారు. ప్రతియేటా కోట్ల కుటుంబం రథానికి హారతులు అందించి రథోత్సవాన్ని ప్రారంభించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ ఈ సంవత్సరం కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి పూజలు జరిపిన అనంతరం శ్రీ లక్ష్మీ మాధవ స్వామి రథోత్సవాన్ని ప్రారంభించారు. రాష్ట్రంలోని నలుమూలల నుండి తరలివచ్చిన భక్తులు ప్రజలు గోవింద నామస్మరాన్ని పలుకుతూ శ్రీ లక్ష్మీ మాధవ స్వామి రథాన్ని ముందుకు కదిలించారు. రథోత్సవాన్ని తిలకించడానికి వచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో తమ మొక్కలను స్వామివారికి చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి అభ్యర్థి ఆదిమూలపు సతీష్, అనంతపురం ఎంపీ గోరంట్ల మాధవ్, దేవాలయ చైర్మన్ ఆరువ, ఈవో గురు రెడ్డి, పూజారులు రమణయ్య, రాజేష్, హరి,లతో పాటుగా మాధవ నాయుడు, కైలాష్ ,సంగమేశ్వరయ్య, మాజీ సర్పంచ్ నక్క పరమేష్, దుబ్బన్న, కున్నూరు మధు, తదితరులు పాల్గొన్నారు.రథోత్సవం సందర్భంగా ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ మనసూరుద్దీన్ ఎస్సై బాల నరసింహులు ఏర్పాటు చేసినందుకు గ్రామపెద్దలు తిరుమలనాయుడు,మాదవస్వామి,మదులు కృతజ్ఞతలు తెలిపారు.





## జిల్లా కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ఛైర్మెన్‌గా ఉండవల్లి వెంకటన్న



నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా ఉండవల్లివెంటకన్న నియమితులయ్యారు. ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై.ఎస్.పర్మిలారెడ్డి ఆదేశాల మేరకు ఉండవల్లి వెంకటన్నను నియమించారు. ఈ మేరకు శనివారం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ చైర్మన్ బాబురావు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉండవల్లి వెంకటన్న మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చిన ఘనతకు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులు దామోదరం రాధాక్రిష్ణ, రామస్వామి, షేక్ నవీద్, సత్యనారాయణగుప్త, ప్రమీల, వెంకటరాముడు, జిలాని, ఖాద్రి పాష, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు రావాలంటే జగన్ రావాలి

**కోసిగి మేజర్ న్యూస్:** ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని వైకాపా నాయకులు మురళీరెడ్డి అన్నారు. శనివారం అగసనూరు గ్రామంలో ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ప్రతి ఇంటికి వెళ్ళి సంక్షేమ పథకాలపై అడిగి తెలుసుకున్నారు. అమ్మవడి, రైతుభరోసా వంటి పథకాలపై అవగాహన కల్పించారు. రాబోయే ఎన్నికల్లో వైకాపా పార్టీ తరపున ఎమ్మెల్యేగా బాలనాగరెడ్డి పోటీ చేస్తున్నారన్నారు. ఆయనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మంత్రి అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. కావున ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి బాలనాగరెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు బెట్టన్నగౌడు, ఉలిగయ్య, ఆకాష్‌రెడ్డి, జగదీష్‌స్వామి పాల్గొన్నారు.

## రెచ్చగొట్టే పోస్టులు పెడితే చర్యలు తప్పవు

**– జిల్లా ఎస్పీ హెచ్చరిక**



జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో సామాజిక మాధ్యమాలైన వాట్సాఫ్, ఫేస్ బుక్, ఇన్‌స్ట్రా గ్రామ్‌లో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ సోషల్ మీడియా ట్రోలింగ్, తప్పుడు వార్తల ప్రసారాలకు పాల్పడే వారిపై జిల్లా పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారన్నారు. సోషల్ మీడియా ప్లాట్ ఫారంపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ఏదైనా పోస్టు అభ్యంతరకరంగా ఉంటే పూర్తి బాధ్యత గ్రూప్ అడ్మిన్లదే అవుతుందన్నారు. కుల, మత వర్గాల మధ్య విభేదాలు, విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే ఎలాంటి వారైనా ఉపేక్షించమన్నారు. వాట్సాఫ్, ఫేస్ బుక్ వంటి గ్రూప్‌ల్లో ప్రతి పోస్టుకు గ్రూప్ అడ్మిన్ బాధ్యత తీసుకోవాలన్నారు. గ్రూప్‌లో యాడ్ చేసే ప్రతి సభ్యుడు అడ్మిన్‌కు తప్పని సరిగ్గా తెలిసి ఉండాలన్నారు. గ్రూప్‌లో ఎవరైనా అభ్యంతరకర, తప్పుడు వార్త వదంతులు షేర్ చేస్తే వెంటనే అతన్ని గ్రూప్ నుంచి తొలగించి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే ఆన్‌లైన్ వేధింపులకు పాల్పడటం, మార్ఫింగ్ చేసిన ఫోటోలు, వీడియోలు గ్రూప్‌ల్లో పెడితే ఐటి యాక్ట్ ప్రకారం ఐదేళ్ళ జైలు శిక్షతోపాటు అసభ్యకరమైన, రెచ్చగొట్టే పోస్టులు పెడుతున్న వారి ఐటి అడ్రస్ ద్వారా గుర్తించి కేసులు నమోదు చేస్తామని ఎస్పీ హెచ్చరించారు. సోషల్ మీడియా ద్వారా ఏదైనా తప్పుడు ప్రచారాలు చేస్తే వెంటనే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

## ఎన్నికల నిర్వహణలో పీఓ, ఏపీవోల పాత్ర కీలకం

**– ఈవీఎం కనెక్షన్‌లపై అవగాహన అవసరం – జిల్లా కలెక్టర్ జి.సృజన**

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** రానున్న సాధారణ ఎన్నికల నిర్వహణలో పీఓ, ఏపీవోల పాత్ర కీలకమని, గతంలో అనేకసార్లు ఎన్నికల విధులు నిర్వహించామని నిర్లక్ష్య ధోరణితో కాకుండా ఈవీఎం కనెక్షన్‌లతోపాటు కొత్తగా వచ్చిన నియమాలపై అవగాహన మరింత పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ జి.సృజన పేర్కొన్నారు. శనివారం ఎంఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో సాధారణ ఎన్నికలు–2–24 నిర్వహణపై మొదటి సెషన్‌లో మంత్రాలయం, ఆలూరు, రెండవ సెషన్‌లో ఎమ్మిగనూరు, పత్తికొండ నియోజకవర్గాల పీఓలు, ఏపీవోలకు జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఐదేళ్లకోసారి నిర్వహించే ఈ బాధ్యతను పూర్తి నిబంధనతో, నిజాయితీతో నిర్వహించాలన్నారు. ప్రతి ఎన్నికను కొత్తగా చేస్తున్నట్లు భావించి ఎన్నికల విధులు నిర్వహించాలన్నారు. ప్రతి ఎలక్షన్‌కు నియమనిబంధనలు అప్‌డేట్ అవుతూనే ఉంటాయన్నారు. వాటిపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఎన్నికల విధుల్లోనే సిబ్బందికి అన్ని రకాల సదుపాయాలు కల్పించినట్లు ఆమె తెలిపారు. అనంతరం పీవో, ఏపీవోలకు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు నారపురెడ్డి మౌర్య, భార్గవతేజ, శివ్‌నారాయణ్‌శర్మ, శేషిరెడ్డి, రామలక్ష్మి, చిరంజీవి, రాము, మురళి, పీవోలు, ఏపీవోలు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ జి.సృజన

## ముఖ్యమంత్రి వైయస్ జగన్‌ను కలిసిన డాక్టర్ సురేంద్ర దంపతులు

**ఆళ్లగడ్డ అభివృద్ధి కోసం సీఎంకు వినతిపత్రం సమర్పణ**

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 28న ఆళ్లగడ్డకు వచ్చిన ముఖ్యమంత్రిని వైకాపా నాయకులు, ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ శీలం సురేంద్ర నాథ్ రెడ్డి, కౌన్సిలర్ డాక్టర్ సుధామణి దంపతులు కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు ఆళ్లగడ్డ అభివృద్ధికి సంబంధించి వినతిపత్రాన్ని సమర్పించారు. ఆళ్లగడ్డ పట్టణానికి మరియు నియోజకవర్గానికి శాశ్వత తావుని శాశ్వత త్రాగునీటి పరిష్కారం కింద గన్నేరు రిజర్వాయర్ కెపాసిటీ పెంచాలని లేదా సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఇవ్వాలని ఆళ్ల



వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

గడ్డ నియోజకవర్గానికి ఇండస్ట్రియల్ ఏరియా కింద భూమిని ఇచ్చి ఆళ్లగడ్డ అభివృద్ధికి తోడ్పడాలని, రాయలసీమకు సాగునీరు న్యాయబద్ధంగా ఇవ్వడానికి సిద్దేశ్వరం అలుగు నిర్మాణం, గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం, తుంగభద్ర సమాంతర కాలువ నిర్మాణం, ఇప్పటికే నిర్మాణంలో ఉన్న రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తొందరగా పూర్తి చేయాలని మనందరి సమస్య అయిన గ్లోబల్ వార్మింగ్ తద్వారా వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనే కార్యక్రమంలో భాగంగా ప్రతి ఎకరా పొలంలో రైతు స్వయంగా చెట్లు పెంచేలా తద్వారా జరిగే పంట తాత్కాలిక నష్టానికి ఐదు సంవత్సరాలపాటు నగదు ప్రోత్సాహకం ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరడం జరిగిందని డాక్టర్ శీలం సురేంద్రనాథ్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బీసీ



**బనగానపల్లె,మేజర్‌న్యూస్ :** బనగానపల్లె పట్టణంలోని కొండపేట ఏరియాలో ఉన్న చార్ కమాన్ మస్జీద్‌లో శనివారం ముస్లిం సోదరులు ముజీబ్, హాజీ, షారుక్, ఫైరోజ్ ఖాన్ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ ఇఫ్తార్ విందులో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్‌రెడ్డి హాజరై ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి విందును ఆరగించారు. అనంతరం చార్ కమాన్ మస్జీద్ పేష్ ఇమామ్‌ని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్‌రెడ్డి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ముస్లింల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం పెద్దలు, టీడీపీ మైనారిటీ నాయకులు, కార్యకర్తలు, బీసీ అభిమాన్నులు, ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న కోట్ల

**బ్రహ్మరథం పట్టిన గ్రామాల ప్రజలు**

**ఎమ్మెల్యేగా గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా కోట్ల**

**ప్యాపిలీ మేజర్ న్యూస్ :** కోట్ల కుటుంబం ఉంటే మాట తప్పని కుటుంబమని ప్రజలకు ఇచ్చిన హామీని ఎప్పటికీ మరువమని ఇచ్చిన మాట నెరవేర్చి ప్రజల దీవెనలు పొందుతామని ప్రజలే కోట్ల కుటుంబంకు ఆస్తి అని డోంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని పి ఆర్ పల్లి పెద్దప్పాయి పెద్దపాయ కొట్టాల చంద్ర పల్లి తదితర గ్రామాలలో సుడిగాలి పర్యటన చేశారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆయా గ్రామాలలో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే పథకాలపై వివరించారు. చంద్రబాబు ప్రభుత్వంలో అందరికీ మేలు జరుగుతుందని చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలన్నారు జగన్ ప్రభుత్వంలో అరాచకాలు ఎక్కువ అని దోపిడి రాజ్యాంగ జగన్ ప్రభుత్వం మారిందన్నారు కోట్ల కుటుంబం నుండి పోటీ చేస్తున్న డోన్ ఎమ్మెల్యేగా మంచి మెజార్టీతో గెలిపించాలన్నారు ప్రజల ఆశీర్వాదం ఎప్పటికీ కోట్ల కుటుంబంకు ఉందని పేర్కొన్నారు కోట్ల కుటుంబం ప్రజలను నమ్ముతాది కానీ డబ్బును నమ్మదన్నారు డొన్లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగిరేందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలన్నారు. పి ఆర్ పల్లి గ్రామంలో మహిళలు నీటి సమస్య తీసుకోవడంతో సొంత నిధులతో బోర్ వేయించి మంచి నీటి సమస్య తీరుస్తారని హామీ ఇచ్చారు ఎప్పటికీ పి ఆర్ పల్లి గ్రామంలో వైయస్సార్ పార్టీ నుండి శివరాముడు భాష్యం శ్రీనివాసులు పట్ల కృష్ణయ్య నెల్లూరు బంటుపల్లి ప్రసాద్ తదితరులతో పాటు మరో 10 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. అలాగే పెద్దపల్లి



గ్రామంలో వైసీపీ నేత పుల్లారెడ్డి సూర్య ప్రకాష్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు అనంతరం వై నాగేశ్వరరావు సొంత గ్రామంలో చంద్రపల్లిలో సూర్య ప్రకాష్ రెడ్డికి ప్రజలు ఘన స్వాగతం పలికారు యువత బైక్ ర్యాలీతో గ్రామంలోకి స్వాగతం పలకగా ప్రజలు సూర్య ప్రకాష్ రెడ్డికి పూల వర్షం కురిపించారు చంద్ర పల్లి గ్రామంలో కోట్ల మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు చంద్ర పల్లి గ్రామం నుండి తెలుగుదేశం పార్టీకి అత్యధిక మెజార్టీ ఇవ్వాలి అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ యాదవ్ టి శ్రీనివాసులు లక్క సాగరం లక్ష్మిరెడ్డి ఆర్ ఈ నాగరాజు గండికోట రామసుబ్బయ్య,రామ్మోహన్ యాదవ్ మామిళ్ళపల్లి మోహన్ పి ఆర్ పల్లి మహేష్ యాదవ్ పెద్దపాయి సుధాకర్ రెడ్డి పి ఆర్ పల్లి నాగేశ్వరరావు రామాంజనేయులు నాగేంద్ర కోదండ రామయ్య వెంకటరమణ ఆచారి కొంగనపల్లి మధు కాలేజీ మధు తదితలతో పాటు స్థానిక నాయకులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మాదిగల అణచివేతకు జగన్ కుట్ర– మాజీ మంత్రి ఫరూక్

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** రాష్ట్రంలో మాదిగల అణచివేతకు జగన్ ప్రభుత్వం కుట్రపన్నుతుందని మాజీ మంత్రి ఫరూక్ ఆరోపించారు. మాదిగలకు ఇప్పటి వరకు ఏమి చేయని జగన్ ఏప్రిల్ 10వ తేదీన జరుగనున్న ఎంఆర్‌పిఎస్ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశానికి అనుమతి నిరాకరించారన్నారు. అగ్రకుల అధిపత్యానికి అహంకారానికి ఇది నిదర్శనమన్నారు. శనివారం నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఫరూక్‌కు ఎంఆర్‌పిఎస్ సంపూర్ణ మద్దతును ప్రకటించింది. ఫరూక్ మాట్లాడుతూ వర్గీకరణపై ఐదేళ్ళుగా జగన్ ఒకమాట మాట్లాడలేదన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎస్సీ వర్గీకరణ చేస్తామని ప్రధానమంత్రి మాదిగలకు మాట ఇచ్చారని గుర్తు చేశారు. అందులో భాగంగా ఉమ్మడి పొత్తు అభ్యర్థులకు మందకృష్ణ మాదిగ మద్దతు ప్రకటించారన్నారు. గుంటూరు కేంద్రంగా శనివారం సమావేశం జరగాల్సి ఉందన్నారు. అనుమతి లేకపోవడంతో సమావేశం ఆగిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో బెనర్జి, ఓబులేసు, శివ నారాయణ, గంగాధర్, నరసింహులు, మారీ, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఫరూక్

# భూమా అఖిలప్రియ సమక్షంలో పలువురు వైకాపాను వీడి టిడిపిలో చేరిక


టిడిపిలో చేరిన దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని రుద్రవరం మండలం ముత్తలూరు గ్రామానికి చెందిన పలువురు వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. శనివారం మాజీమంత్రి భూమా అఖిలప్రియ స్వగృహంలో మాజీమంత్రి భూమాఅఖిలప్రియ, భార్గవ రాంల సమక్షంలో నంద్యాల పద్మనాభరెడ్డి, పాపిరెడ్డి గారి బాల రామలింగారెడ్డి, లింగారెడ్డి, శివరామలింగారెడ్డి వీరితోపాటు మరికొన్ని కుటుంబాలు వైకాపాను వీడి టిడిపిలో చేరడం జరిగింది. పార్టీ కండువా కప్పి మాజీ మంత్రి భూమా అఖిలప్రియ దంపతులు వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రుద్రవరం మండల నాయకులు పోల గురుమూర్తి, శేఖర్ పాల్గొన్నారు.

**భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరిక :** ఆళ్లగడ్డ మండలంబత్తాలూరు గ్రామంకిచెందినబుడ్డామన్న, శివన్నారాయణ, బుడ్డామన్నగారి మహేష్, బుడ్డామన్న హరినాథ్, బుడ్డామన్న గణేష్ ,మునగాల సర్వేశ్,యల్లా నరసింహ,చాకలి సుబ్బారాయుడు, చాకలి సురేష్ వీరితో పాటు 15 కుటుంబాలు భూమా విఖ్యాత్ రెడ్డి ఆధ్వర్యంలో వైస్సార్సీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.

# వైసీపీకి ఓటు అడిగే అర్హత లేదు- మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** వైసీపీ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన అంశాలన్నీ పూర్తి చేసిన తర్వాతే ఓటు అడుగుతానని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఓటు అడిగే అర్హత లేదని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేఅభ్యర్థి మాజీ మంత్రి భూమా అఖిలప్రియ విమర్శించారు. శనివారం స్థానిక న్యూ బిల్డింగ్స్ కాలనీలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్ భాష నాలుగో ఎంపీటీసీ యూనిట్ ఇంచార్జ్ జెట్టి నాగరాజుల ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు గజమాలలతో మాజీ మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం మాజీ మంత్రి కాలనీలో ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. మాజీ మంత్రి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అన్నిసభల్లో అబద్ధాలు చెప్పుకుంటూ పబ్బం గడుపు కుంటున్నారని ఎద్దేవా చేశారు. నాడు ప్రజాసంకల్పయాత్రలో ప్రభుత్వం అధికారంలోకి రాగానే దశలవారీగా మద్య నిషేధం చేస్తానని హామీ ఇచ్చి మాట తప్పారని గుర్తు చేశారు. జగన్ నైజం మాట తప్పడం మడమ తిప్పడం తప్ప మరొకటికాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా యువత జగన్ అధికారంలోకి వస్తే పరిశ్రమలు వస్తాయి,ఉద్యోగాలు వస్తాయని ఆశపడ్డ వారికి జగన్మోహన్‌రెడ్డి మాత్రం గంజాయిరాష్ట్రంగా చూపారన్నారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు పూర్తిగా ప్రజల్లోకి వెళ్లాయన్నారు. రాబోవు ఎన్నికల్లో కూటమిఅభ్యర్థులు విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. సూపర్


న్యూ బిల్డింగ్స్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న మాజీమంత్రి భూమా అఖిలప్రియ

సిక్స్ పథకాల అమలుతో అనేక సంక్షేమ పథకాలు నిరుపేద ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. రాబోవు ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. టిడిపి రాష్ట్ర మైనార్టీసెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్అన్సర్‌భాష, జిల్లా మైనార్టీ నాయకులు కొలిమి హుస్సేన్ వల్లి,ఎన్ఎండి రఫీద్దీన్, టిడిపి నాయకులు కొలిమి మాబుషరీఫ్,ఆలంసా గారి మౌలాలి, జెట్టి నాగరాజు క్లస్టర్ ఇంచార్జ్ ముల్లాఅజీముద్దీన్, పట్టణ ఉపాధ్యక్షుడు ముళ్ళ షాబూల్, గఫార్, నూర్‌భాషా,ఆకుల ఇర్షాద్,హనీఫ్, ఖలీల్,సల్లా నాగరాజు, నాగూర్, కెఆర్‌కె రవిజెట్టికుమార్,ప్రసాద్, జెట్టిసాయి,జెట్టిసురేష్, బషీర్, వెంకటయ్య ,వీరంరెడ్డి భాస్కర్ రెడ్డి,రఫీ, కరిముల్లా, టైలర్‌ఖాదర్, రియాజ్,జహీర్,నరసింహ,నరసింహారెడ్డి, రాజేష్, భారీక్ చామల్ మా భాష, మాపీరా, వెంకటరెడ్డి, కసినేని ఓబులేసు పాల్గొన్నారు.

# టిడిపి నాయకులను విమర్శించే హక్కు కాటసానికి లేదు- మాజీ ఎమ్మెల్యే బీసీ


పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీసీ

**బనగానపల్లె, మేజర్ న్యూస్ :** టిడిపి నాయకులను విమర్శించే హక్కు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి లేదని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం నాడు బనగానపల్లి పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కాటసాని టిడిపి నాయకులను విమర్శించే హక్కు లేదన్నారు' బనగానపల్లి పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్న ప్రజగళం పై ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేయడాన్ని ఆయన తిప్పి కొట్టారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి టిడిపి నాయకులను కార్యకర్తలను ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని చివరికి తనపై కూడా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయించి జైలుకు పంపారని ఇవన్నీ కేవలం కక్ష సాధింపు చర్య అని అన్నారు. బనగానపల్లి, కోయిలకుంట్ల పట్టణాల్లో ముస్లిం మైనార్టీల కోసం షాదిఖానాల నిర్మాణం ప్రారంభిస్తే వాటిని ఆపివేశారని అన్నారు. ముస్లిం మైనార్టీలకు తమ కుటుంబం ఈరోజు నుండి కాదని గత 20 సంవత్సరాల క్రితం కూడా దర్గాలను నిర్మించడానికి సహకార సహకారాలు అందించామని గుర్తు చేశారు. అంతేకాక ఖాదీగ్రామోద్యోగ సమితికి చెందిన స్థలాన్ని ఎమ్మెల్యే తన కుమారుడు పేర 99 సంవత్సరాలకు ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలతో మాత్రమే లీజుకు తీసుకున్నారని అదే స్థలం తనకి ఇస్తే రెండు నుంచి మూడు లక్షల వరకు చెల్లిస్తానని అన్నారు బనగానపల్లి పట్టణ ప్రజలకు తాము ఇస్తామన్నారు స్థలం గురించి కూడా విమర్శలు వస్తున్నాయని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రభుత్వం ఇచ్చిన ఇవ్వకపోయినా తన సొంత నిధులతోనైనా పట్టణ ప్రజలకు రెండు సెంట్లు ఇంటి స్థలాన్ని ఇస్తామని చెప్పినట్లు వారు తెలిపారు. అంతేకాక ఎమ్మెల్యే సతీమణి తనపై నీచమైన ఆ బండాలను వేయడం తప్పు పట్టారు. కొలిమిగుండ్ల మండలంలో సుబ్బారావు అనే టిడిపి నాయకుడు రాజకీయంగా ఎదుగుతున్నారని కక్ష సాధింపుతోనే వైకాపా నాయకులు వారిని హత్య చేశారని తాను చెప్పడం జరిగిందన్నారు అంతేకాక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాడు పాదయాత్రలో ఇచ్చిన ఎన్ని హామీలను పూర్తి చేశాడో చెప్పాలన్నారు మెగా డీఎస్సీ జాబ్ క్యాలెండర్ రుణమాఫీ మద్యపాన నిషేధం సిపిఎస్ రద్దు చేస్తానని ఎన్నో హామీలు ఇచ్చి వాటిని తుంగలో తొక్కారని అన్నారు. అంతేకాకుండాఇచ్చే సంక్షేమ పథకాలకు కూడా ఎన్నో షరతులను విధించి లబ్ధిదారులను తగ్గిస్తున్నారన్నారు తెలుగుదేశం పార్టీ హయంలో ఉన్న దాదాపు 100 పథకాలను జగన్మోహన్ రెడ్డి రద్దు చేశారని తెలిపారు ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి సీనయ్య, ముస్లిం మైనార్టీ నాయకులు రాయలసీమ సలాం, జిల్లా తెలుగు యువత అధ్యక్షులు బొబ్బల గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మహానంది నీరుకు జాతీయ స్థాయి గుర్తింపునకు ప్రయత్నాలు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది క్షేత్రంలో ప్రతినిత్యం పుష్కలంగా ప్రవహించే నీరుకు జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ఇన్‌టాక్ సంస్థ వారు తెలిపారు. శనివారం మహానంది క్షేత్రంలోని పుష్కరిణిని వారు పరిశీలించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇన్‌టాక్ సంస్థ వారు డా. చుమేష్ దుదానిలు పరిశీలించారు. అనంత రం వారు మాట్లాడుతూ అహోబిలం క్షేత్రంలో పార్వేట ఉత్సవానికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని, దానికి తమ సంస్థ ఎంతో కృషి చేసిందన్నారు. జలశక్తి నంద్యాల వారి ఆధ్వర్యంలో ఈ మహానంది క్షేత్రంలో ప్రవహించే నీటికి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు దవళేశ్వరం, కంభం చెరువు, పోరుమామిళ్ళ చెరువు, కేసి కెనాల్‌లను పరిశీలించి మహానంది క్షేత్రానికి రావడం జరిగిందన్నారు. ఈ క్షేత్రంలో ప్రవహించే నీటిపై నివేదికలు తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు.

# శ్రీ సుంకులా పరమేశ్వరి దేవాలయంలో పూజలు, హోమాలు



**నంద్యాల టౌన్,మేజర్‌న్యూస్ :** నంద్యాల సుంకులమ్మ వీధిలో ఉన్న శ్రీ సుంకులా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ సుంకుల పరమేశ్వరి దేవాలయానికి అనుబంధంగా నిర్మించిన నూతన పూజ మండప భవనంలో శని ఆదివారాలలో పూజలు ,హోమాలు నిర్వహించడానికి శనివారంఉదయంఅంకురార్పణ చేశారు. గణపతి పూజ, పుణ్యాహవచనం, కలశ స్థాపన, శివునికి అభిషేకం,గణపతి హోమం, లక్ష్మీ గణపతి హోమం ,వాస్తు హోమం, రక్ష యజ్ఞ హోమం, నవగ్రహ హోమం ఈ రెండు రోజులలో పురోహితుల బృందం నిర్వహిస్తారని ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ గుర్రాల రవికృష్ణ,కార్యదర్శి చిమ్మా నాగన్న, ఉపాధ్యక్షులు ఎచ్చెర్ల నరసింహారావు తెలియజేశారు.

# మత్తువదలరా.. నిద్దుర మత్తు వదలరా..!

- మత్తు వదలని నౌలకల్ గ్రామం.. - పీకలదాక మద్యం సేవించి నిద్దురలోకి



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని నౌలకల్ గ్రామంలో కర్నాటక మద్యం అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయి. అయితేగ్రామంలోకొందరు వ్యక్తులు విచ్చలవిడిగా మద్యం విక్రయాలు కొనసాగుతున్న అటు సెబ్ పోలీసులు ఇటు స్థానిక పోలీసులు ఏనాడూ పట్టించుకున్న దాఖలాలు లేవని స్థానికులు విమర్శిస్తున్నారు. మద్యం సేవిం చిన వారు మత్తులోకి జారుకొని ఎక్కడ పడితే అక్కడే పడిపోయి నిద్దురలోకి జారుకొని పోతున్నారు. ఇలా మద్యం సేవించిన వ్యక్తుల వల్ల స్థానికులు అనేక ఇబ్బందులకు గురవుతు న్నామని కొందరు వాపోతున్నాట్లు పలువురు తెలిపారు. ఇప్పటికైనా సెబ్ పోలీసులు, సివిల్ పోలీసులు జోక్యం చేసుకుని గ్రామంలోఅక్రమంగా కర్నాటక మద్యం విక్రయిస్తున్న వారిపై దాడులు నిర్వహించి మద్యం రహిత గ్రామంగా గ్రామాన్ని తీర్చిదిద్దాలని పలువురు గ్రామస్తులు పోలీసు యంత్రాంగాన్ని కోరుతున్నారు.

# ఎమ్మిగనూరు టీడీపీ ప్రజాగళం సభను విజయవంతం చేయండి


మాట్లాడుతున్న మండల కన్వీనర్ నజీర్ సాహెబ్

**గోనెగండ్ల, మేజర్‌న్యూస్ :** ఎమ్మిగనూరులో ఆదివారం టీడీపీఅగ్రనేత చంద్రబాబు నాయుడు చేపడుతున్న ప్రజాగళం సభను విజయవంతం చేయాలని టీడీపీ మండల కన్వీనర్ నజీర్ సాహెబ్, తిరుపతయ్యానాయుడు, అబ్దుల్లా, బేతాలబడేసా,అడ్వకేట్‌చంద్రశేఖర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని పెద్దమరివీడు గ్రామంలో టీడీపీ పార్టీ కార్యాలయంను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలు కురుక్షేత్ర యుద్ధాన్ని తలపిస్తాయని అందులో ధర్మం టీడీపీ పక్షం ఉంటుందన్నారు. టీడీపీ పాలనలోనే బీసీ, ఎస్సీ, ఎస్టీలు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందారని అన్నారు. రాష్ట్రంలో పాలన ఉన్నదా లేదా అనే విధంగా తయారైందని అభివృద్ధి మచ్చుకైన కనిపించడం లేదన్నారు. కరెంట్ బిల్లు మాత్రం వేల రుపాయలువస్తున్నాయని దీంతో ప్రజలు బిల్లులు కట్టలేక అప్పుల పాలు కావాల్సివస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక వైసీపీని సాగనంపాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సార్వత్రిక ఎన్నికలలో టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం, 18 ఏళ్లు దాటిని మహిళలకు నెలకు రూ. 1500, నిరుద్యోగులకు నెలకు రూ. 3000 ప్రతి గ్రామానికి తాగునీరు, రోడ్ల సమస్య లేకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చిన్ననేలటూరు నాగన్న, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి..మరొకరికి తీవ్ర రక్తగాయాలు



**కర్నూలు క్రైం,మేజర్‌న్యూస్ :** బళ్లారి చౌరస్తా హైవే రోడ్డు పై నిలిచిన ఉన్న లారీని గుద్దంతో ఒకరు మీతి చెందగా మరొకరికి తీవ్ర రక్త గాయాలైన సంఘటన గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. కర్నూల్ ట్రాఫిక్ సిఐ పి. గౌతమి తెలిపిన సమాచారం మేరకు.. కర్నూలు పట్టణంలోని బళ్లారి చౌరస్తా పై హైదరాబాదు నుండి బెంగళూరు వైపు వెళ్లే ఎన్ హెచ్ 44 రోడ్డు మీద, శుక్రవారం రాత్రి సుమారుగా 12:45 గంటలకు ముజఫర్ నగర్, కల్లూరు ఎస్టేట్, కర్నూలు టౌన్, రామకృష్ణ నగర్‌కు చెందిన మణికుమార్ వయసు 29 సంవత్సరాలు అనే ఒక వ్యక్తి మరియు అతని స్నేహితుడు శివ ఇద్దరు కలిసి రాయల్ ఎన్ఫీల్డ్ మోటార్ సైకిల్ పైన,అతివేగంగా, అజాగ్రత్తగా,నిర్లక్ష్యంగా, నడుపుకుంటూ వెళ్తూ, బళ్లారి చౌరస్తా ఫ్లైఓవర్ బ్రిడ్జి పైన బ్రేక్ డౌన్ అయి ఆగి ఉన్న, లారీని గుద్దడం వలన, మోటార్ సైకిల్ నడుపుతున్న మణికుమార్ తలకు బలమైన రక్త గాయాలైయ్యాయని రోడ్డుమీద కింద పడగా, వెనక కూర్చున్న శివకు రక్త గాయములు అయ్యాయని తెలిపారు. ఈ విషయాన్ని గమనించిన చుట్టుపక్కల వారు 108 అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం మణికుమార్, మరియు అతని స్నేహితుడు శివను, కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారని తెలిపారు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ పరీక్షించి మణికుమార్‌ను, ఆసుపత్రికి తీసుకొని వచ్చే మార్గమధ్యంలోనే శనివారం తెల్లవారుజామున 3:00 గంటలకు చనిపోయినాడు అని తెలిపారు. మరియు అతని స్నేహితుడు శివకు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స జరుగుతున్నది అని తెలిపారు. ఈ విషయమై కర్నూల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాన్నట్లు ఆమె తెలిపారు.

సూర్య
ఆదివారం | 31 మార్చి 2024

ప్రజలకు మంచి చేసిన

# పార్టీని గెలిపించండి

- అన్నదాతలకు అండగా ఉన్నా
- విద్య, వైద్య అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశా
- ప్రజలకు సుపరిపాలన అందించా
- ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి


ముఖాముఖిలో ప్రజలతో మాట్లాడుతున్న సీఎం జగన్

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** రానున్న శాసనసభ, పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలకు మంచి చేసిన వైసీపీని మరోసారి గెలిపించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలను కోరారు. రాష్ట్రంలో త్వరలో జరుగుతున్న శాసనసభ, పార్లమెంటు ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను గెలిపించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన బస్సు యాత్ర శనివారం 4వరోజు తుగ్గలి మండలంలో జరిగింది. ఈ సందర్భంగా మండల కేంద్రమైన తుగ్గలిలో రాతన, తుగ్గలి సచివాలయాలకు చెందిన ప్రజలతో సీఎం ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు సీఎంతో ముఖాముఖిగా మాట్లాడి ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన విషయాలను తెలిపారు. పలువురు మహిళలు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు రుణమాఫీ చేర్చాలని సీఎం దృష్టికి తీసుకవచ్చారు. అలాగే ఈ సంవత్సరం తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించలేదని సీఎం దృష్టికి తీసుకవచ్చారు. ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన ఆరోగ్యమిత్ర కాశీం భార్య సరస్వతి తనకు పింఛన్ రావడం లేదని, తాను డిగ్రీ వరకు చదువుకున్నానని, త్వరలో వచ్చే మీ కొత్త ప్రభుత్వంలో తనకు ఉద్యోగం కల్పించాలని కోరారు. ప్రభుత్వం నుంచి అన్ని పథకాలు అందుతున్నాయని అయితే పింఛన్ మాత్రం అందడం లేదని తెలిపారు. అలాగే వివిధ సమస్యలపై ప్రజలు ముఖాముఖిగా మాట్లాడారు. అనంతరం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ తుగ్గలి సచివాలయంలో ఉండే ప్రజలకు మన ప్రభుత్వం రూ.29.65కోట్లు నేరుగా ప్రజల ఖాతాలకు జమ చేసిందని, అలాగే రాతన సచివాలయంలో ఉండే ప్రజలకు రూ.26కోట్లు వారి ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. తమ ప్రభుత్వంలో ఎలాంటి లంచాలకు, అవినీతికి తావు లేకుండంఆ నేరుగా వాలంటీర్ల ద్వారా ప్రజల ఇంటి వద్దకే సంక్షేమ పథఖుల అందించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం జరిగే ఎన్నికలు ఎమ్మెల్యే, ఎంపీల ఎన్నికలు కావని, పేదల అభివృద్ధి కోసం జరుగుతున్న ఎన్నికలని,అందువల్ల వైసీఈప అభ్యర్థులకు ఓట్లు వేయాలని ఆయన కోరారు. తమ వైసీపీ పాలనలో రాష్ట్రంలో 4,90,091మంది లబ్ధిదారులకు నేరుగా వారి ఖాతాలకు రూ.1,288కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య అందించడం కోసం నాడునేడు కింద పాఠశాలలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రాలయసీమ ప్రాంతానికి తాగునీరు, సాగునీరు అందించేందుకు హంద్రీనీవా పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.3వేలు పింఛన్ మన ప్రభుత్వమే ఇస్తుందన్నారు. ఎన్నికల మేనిఫెస్టో అంటే భగవద్గీత, ఖురాన్, బైబిల్ అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వైసీపీ రీజినల్ కో-ఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీదేవమ్మ, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, వైసీపీ నాయకులు తుగ్గలి శ్రీనివాసరెడ్డి, జగన్నాథ్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, రాతన మోహన్‌రెడ్డి, తుగ్గలి చంద్రశేఖర్‌రెడ్డి, సురేంద్రరెడ్డి, జడ్పీటీసీ పులికొండనాయక్, జిట్టా నగేష్‌యాదవ్, హనుమంతు, రాఘవరెడ్డి, వైస్ ఎంపీపీ మల్లికార్జునరెడ్డి, కో-ఆప్షన్ చాంద్‌బాష, నాయకులు టీఎండీ హుసేని, నాగభూషణ్‌ఱెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

## ఈవీఎంల స్ట్రాంగ్ రూంలు తనిఖీ


ఈవీఎంల స్ట్రాంగ్ రూం తాళంను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు


రిజిష్టర్‌లో సంతకం చేస్తున్న ఎన్నికల అధికారి కలెక్టర్ శ్రీనివాసులు

**నంద్యాలఅర్బన్, మేజర్‌న్యూస్ :** భారత ఎన్నికల సంఘం సూచించిన ఆదేశాల మేరకు ఈవీఎంలు భద్రపరిచిన గోడౌన్‌ను తనిఖీ చేసి భద్రత ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం టెక్కె మార్కెట్ యార్డు గోడౌన్‌లో భద్రపరిచిన ఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎంలు భద్రపరిచిన గోడౌన్ వద్ద 24/7 నిరంతర పటిష్ట నిఘా ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఆరు నియోజకవర్గాలకు చెందిన పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఈవీఎం అనుబంధ యూనిట్స్ వియంలో తీసుకున్న భద్రతాపరమైన అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తదుపరి అక్కడ ఉన్న ఈవీఎం గోడౌన్ సందర్శన రిజిష్టర్‌లో కలెక్టర్ సంతకం చేస్తూ నిఘా నిరంతరాయంగా ఉండాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. వైయస్సార్ పార్టీ తరపున అనిల్, సీపీఎం తరపున పూల నరసింహులు, సీపీఐ తరపున రంగనాయుడు, కాంగ్రెస్ పార్టీ తరపున సయ్యద్ రియాజ్ బాషా, టీడీపీ తరపున శివరామిరెడ్డి, బీజేపీ తరపున చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

ఆఫీసుకు తాళాలు వేసుకొని వెళ్లిన వాళ్లు

# నన్ను చూసేది ఏంది...

- బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి
- పావలాకి చెల్లని వాళ్లు కూడా నన్ను మాట్లాడుతున్నారు
- చిల్లర బుద్ధులతో డబల్ గేమ్ ఆడుతున్నారు
- ఎవరెన్ని బ్యాగులు తీసుకున్నారో లెక్కలు ఉన్నాయి
- బుగ్గన కోవర్టుల సంగతి చెబుతాం
- కె.ఈ వర్గం లక్ష్యంగా నిప్పులు చెరిగిన బీసీ
- డోన్‌లో టిడిపి జెండా కట్టిన మొగోడు సుబ్బారెడ్డి
- సుబ్బారెడ్డిదే అసలైన పెద్ద కుటుంబం



**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ :** టిడిపి ఆఫీస్‌కి తాళాలు వేసు కొని వెళ్లిన వారు నన్ను చూసేది ఏంది అని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి పేర్లని ప్రస్తావించకుండా కె ఈ వర్గం ను టార్గెట్ చేస్తూ నిప్పులు చెరిగారు. చిల్లర నాయాన్లు, బ్రోకర్లు అంటూ ఘాటైన వ్యాఖ్యలతో విమర్శలు దాడి చేశారు. శనివారం డోన్ లో నిర్వహించిన టిడిపి ఆత్మీయ సమావేశానికి హాజరైన బిసి గతంలో తనపై వచ్చిన పలు ఆరోపణ లకు తనదైన శైలిలో ఘాటుగా స్పందించారు. డోన్ టిడిపిలో జరిగిన పరిణామాలను వివరిస్తూ వచ్చిన బిసి పరోక్షంగా కేఈ వర్గంపై మాటల తూటాలతో విరుచుకుపడ్డారు .పావలకు పనికిరాని చిల్లర నాయాళ్ళు కూడా తనను విమర్శిస్తున్నారని అన్నారు. టిడిపి కండువా వేసుకుని డబల్ గేమ్ ఆడుతూ ఎవరెవరు ఎవరి దగ్గర ఎన్ని బ్యాగులు తీసుకున్నారో తన దగ్గర సాక్షాలు ఉన్నాయని సమయం వచ్చినప్పుడు అందరి లెక్కలు తెలుస్తామని హెచ్చరించారు .వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండేళ్ల పాటు ఏం పీకారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు .తనను కొనే మొగోడు ఎవరూ లేరని నీతి నిజాయి తీతో రాజకీయాలు చేశాను కాబట్టి ఇన్ని వేల మంది కార్యకర్తల సాక్షిగా కోట్ల ధర్మారంలతో కలిసి బహిరంగసభ పెట్టామని తెలిపారు. టీడీపీ నాయకులు కార్యకర్తలకు అండగా నిలబడి మనో ధైర్యాన్ని నింపుతున్న ధర్మారం సుబ్బారెడ్డి దే అందరికంటే పెద్ద కుటుంబమని కితాబిచ్చారు. డోన్ లో టిడిపి జెండా కట్టడానికి ఏ మొగోడు లేకపోతే జెండా కట్టిన మొగోడు ధర్మారం సుబ్బారెడ్డి అని కొనియాడారు. కోట్ల, ధర్మారం సుబ్బారెడ్డిల మధ్య సయోధ్య కుదిరిన తర్వాత ఏర్పాటు చేసిన బహిరంగసభలో పరోక్షంగా కె.ఈ వర్గంపై బీసీ చేసిన వ్యాఖ్యలు ఏ పరిణామాలకు దారితీస్తాయోనని డోన్ టిడిపి రాజకీయాల్లో సరికొత్త చర్చ మొదలైంది. అందరినీ కలుపుకొని పోయి సమిష్టిగా పని చేస్తామని అధిష్టానం వద్ద మాట ఇచ్చిన కోట్ల పార్టీలో విభేదాలను ఏ విధంగా చక్కబెట్టి ముందుకెళ్తారన్నది ఆసక్తి కరం.

సూర్య ఎఫెక్ట్

## జిల్లా అధికారుల నియామకంపై విచారణ

- వాస్తవమైతే తప్పిస్తాం
- డిఆర్‌ఓ పద్మజ



సూర్య వార్తా కథనం

**నంద్యాల, మేజర్‌న్యూస్‌బ్యూరో :** ఎన్నికల నోడల్ అధికారులుగా జిల్లా అధికారుల నియామకంపై కలెక్టర్ శ్రీనివాసులు విచారణకు ఆదేశించారు. జిల్లా అధికారులుగా ఇద్దరి నియామకాన్ని సూర్య దినపత్రిక వెలుగులోకి తీసుకొని వచ్చింది. శనివారం ఎన్నికల నోడల్ అధికారులుగా జిల్లా అధికారులు అన్న శీర్షికన వార్తా కథనాన్ని అందించింది. స్పందించిన కలెక్టర్ నివేదిక సమర్పించాలని డిఆర్‌ఓను ఆదేశించారు. డిఆర్‌ఓ పద్మజ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ అధికారుల నియామకం వాస్తవమైతే తప్పిస్తామన్నారు.

## శ్రీశైలం వెళ్లే కన్నడీగులకు సేవలు..

★ అన్నదాన కేంద్రాలు.. మజ్జిగ కేంద్రాలు
నీటి సౌకర్యాలు.. వైద్యసేవలు



**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** తెలుగు సంవత్సరాధి (ఉగాధి) పర్వధినంలోపు తన పుట్టింటి ఆడపడుచుగా కొలుచుకునే శ్రీశైల మల్లన్న సతీమణి శ్రీ భ్రమరాంబిక దేవికి చీర, సారెలు తీసుకెళ్లడం కన్నడీగులకు ఆనవాయితీ.. వారు కాలినడకన సూదూరం నుండి నడిచి వస్తున్న నేపద్యంలో ఎమ్మిగనూరు ప్రాంతాల్లో భక్తుల కోసం సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు.. ఇలా ప్రతి ఏటా శ్రీశైల మల్లన్న, భ్రమరాంబిక దేవిల భక్తులకు నందవరం, పొనకలదిన్నె ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారు.. మండల కేంద్రం నందవరంలో వీరశైవ లింగాయిత్ సంఘం ఆద్వర్యంలో వారు ఎన్ని రోజులు గ్రామం గుండా వెళ్తారో అన్ని రోజులు సఫల సౌకర్యాలు చేకూరుస్తారు.. రైతు గ్రామంగా పేరున్న పొనకలదిన్నెలో టి సోమలగూడూరుకు చెందిన ఓ ఆర్‌ఎంపి వైద్యుడు శ్రీధర్ స్వామి భక్తులకు ప్రథమ చికి త్సలు చేపట్టి ఆరోగ్యం మెరుగు పరిచేందుకు వైద్యసేవలు చేపట్టడం ఆనవాయితీగా పెట్టుకున్నారు.. ఇలానే నాగులదినెంన, కనకవీడు ప్రాంతాలతో పాటు ఎమ్మిగనూరు శివారుల్లో రెండు అన్నదాన కేంద్రాలు, తాగునీటి వసతులు అందించి భక్తిని చాటుకుంటున్నారు..

## 41వవార్డులో ఎన్నికల ప్రచారం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు అర్బన్ పరిధిలోని 41వవార్డులోపాణ్యం నియోజకవర్గ టీడీపీ యువ నాయకుడు గౌరు జనార్ధన్‌రెడ్డి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బాబు సూపర్ సిక్స్ డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా ఇంటికి వెళ్లి చంద్రబాబు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ, 41వవార్డు ఇన్‌చార్జి జనార్ధన్ ఆచారి, రాయలసీమ విద్యార్థి విభాగం జేఏసీ అధ్యక్షుడు శ్రీరాములు, పీజీ వెంకటేష్ పాల్గొన్నారు.